నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు ఆవశ్యం.

ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 50 • పేజీలు : 8 • బుధవారం 20 నవంబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati

- పోలవరం పూర్తయితే కరవుకు మంగళం
- అమరావతి, పోలవరం ప్రాజెక్టులు రెండు కళ్లు
- ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు తీసుకున్నాం..
- పోలవరం ఆలస్యం అవుతుందనే పట్టిసీమ ద్వారా నీళ్లు
- 2027లోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం..
- ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి రహదారుల నిర్వహణ
- ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం
- పట్టిసీమను ఏడాదిలో పూర్తి చేసి రాయలసీమకు నీళ్లు ఇచ్చాం..
- తెదేపా ప్రభుత్వం కొనసాగి ఉంటే పోలవరం పూర్తయ్యేది..
- రహదారుల నిర్వహణపై వినూత్నంగా ఆలోచించాలని చంద్రబాబు పిలుపు



ఎపికి పోలవరం జీవనాడి

సాగునీటి ప్రాజెక్టులపై అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి,నవంబరు 19 (ఆంధ్రపత్రిక): పోలవరం.. రాష్ట్రానికి జీవనాడి.. వెన్నెముక అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే కరవుకు చెక్ పెట్టినట్లే అని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులపై లఘు చర్చలో భాగంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను రెండు కళ్లుగా భావించినట్లు చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు తీసుకున్నామన్నారు. పోలవరం నిర్మాణం ఆలస్యం అవుతుందని.. పట్టిసీమ ద్వారా రైతులకు నీళ్లు ఇచ్చామని తెలిపారు. నీటి మిగతా 7లో

నింగిలోకి దూసుకుపోయిన జీశాట్-20

- నింగిలోకి మోసుకుపోయిన ఫాల్కన్ 9 రాకెట్
- విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో..
- జీశాట్-20 శాటిలైట్ 14 ఏళ్ల పాటు సేవలు
- విమానాల్లో వైఫై సేవలు మరింత విస్తృతం?
- ఇస్రో, స్పేస్ఎక్స్ మధ్య ఇదే తొలి ప్రయోగం

న్యూఢిల్లీ,నవంబర్ 19: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో రూపొందించిన అత్యంత అధునాతన సమాచార శాటిలైట్ జీశాట్-20 నింగిలోకి దూసుకుపోయింది. స్పేస్ఎక్స్‌కు చెందిన ఫాల్కన్ 9 రాకెట్ ఈ జీశాట్-20ను నింగిలోకి మోసుకుపోయింది. అమెరికాలోని మిగతా 7లో

మరోసారి డీప్‌ఫేక్ వ్యవహారం

- శక్తికాంతదాస్ డీప్‌ఫేక్ వీడియోలు..
- ప్రజలకు ఆర్‌బీఐ అలర్ట్

ముంబయి,నవంబరు 19 : డీప్‌ఫేక్ వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ పేరిట డీప్‌ఫేక్ వీడియోలు రూపొందించడం కలకలం రేపుతోంది. పెట్టుబడి సలహాలు మిగతా 7లో

థాయిలాండ్‌లో నరకయాతన

- 80 గంటల పాటు చిక్కుకున్న ప్రయాణికులు

న్యూఢిల్లీ,నవంబర్ 19: థాయ్‌లాండ్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిరిండియా ప్రయాణికులకు చేదు అనుభవం ఎదురైంది. విమానంలో పలుమార్లు సాంకేతిక లోపం తలెత్తడంతో వారంతా 80 గంటలుగా ఆ దేశంలోనే చిక్కుపోయారు. ఈ మేరకు మిగతా 7లో

అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ

- ఇంకా రాజధానిగా కొనసాగించాలా..
- వైరల్‌గా మారిన శశిథరూర్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,నవంబర్ 19 : అత్యంత కాలుష్య నగరంగా మారిన ఢిల్లీని రాజధానిగా ఇంకా కొనసాగించడం అవసరమా మిగతా 7లో

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి..

- పంచాయతీల్లో డంపింగ్ యార్డ్‌ల అవసరాన్ని గుర్తించాం..
- డంపింగ్ యార్డ్‌ల నిర్వహణ అందరి బాధ్యత..
- 15 పంచాయతీలు కలిపి డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తాం
- త్వరలో డంపింగ్ యార్డ్‌లపై ఒక విధానం తెస్తాం
- శాసనమండలిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి,నవంబరు 19 (ఆంధ్రప్రభ): గ్రామాల్లో డంపింగ్ యార్డులపైనా శాసనమండలిలో చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మిగతా 7లో

విశాఖలో అత్యాచార ఘటన..

- అత్యాచారానికి పాల్పడ్డ యువకులను కఠినంగా శిక్షించాలి
- విశాఖలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరం
- హోంమంత్రి అనిత

7లో

ఎంపీ అవినాశ్‌రెడ్డికి సుప్రీం నోటీసులు

- వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు..- తదుపరి విచారణ మార్చికి వాయిదా

అమరావతి,నవంబరు 19 (ఆంధ్రప్రభ): వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుకు సంబంధించి వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డికి సుప్రీం కోర్టు నోటీసులు ఇచ్చింది. అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలంటూ వివేకా కుమార్తె డాక్టర్ సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మిగతా 7లో

వణికిస్తున్న చలి..

- తెలుగు రాష్ట్రాల్లో రాత్రివేళ కనిష్ఠ ఉష్ణోగ్రతలు..
- డిసెంబర్-జనవరి నాటికి తీవ్రమయ్యే అవకాశం

అమరావతి,నవంబర్ 19 (ఆంధ్రప్రభ): తెలుగు రాష్ట్రాలను చలి వణికిస్తోంది. రెండురోజులుగా ఉష్ణోగ్రతలో మార్పులు చోటు మిగతా 7లో

హిందూ ధర్మాన్ని కాపాడాలి

- టీటీడీలో అన్యమతస్తుల అంశంపై..
- గతంలోనే సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టాం
- టీటీడీ బోర్డు నిర్ణయాలను స్వాగతిస్తున్నాం
- టీటీడీ బోర్డు నిర్ణయాలపై పురంధేశ్వరి ట్వీట్

అమరావతి,నవంబరు 19 (ఆంధ్రప్రభ): కొత్త ఛైర్మన్ బీఆర్ నాయుడు సారథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం కొత్త పాలక మిగతా 7లో

తక్షణమే ఆ కట్టడాలను కూల్చేయాలి..

- కల్వరి టెంపుల్‌పై హైకోర్టులో పిటిషన్ దాఖలు..!
- కల్వరి టెంపుల్ యాజమాన్యాలకి నోటీసులు జారీ
- విచారణను 4 వారాలకు వాయిదా వేసిన హైకోర్టు

అమరావతి,నవంబరు 19 (ఆంధ్రప్రభ): కల్వరి టెంపుల్‌ను ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మించారంటూ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. గుంటూరు జిల్లా నంబూరులో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కల్వరి టెంపుల్‌కు ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేవు మిగతా 7లో

'మహా'లో నేడే పోలింగ్

- 288 స్థానాలకు పోటాపోటీ
- అన్ని ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం..
- వర్లి నియోజకవర్గంలో ఆసక్తికర పోటీ

ముంబై,నవంబరు 19 : మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఒక 'మినీ' సంగ్రామాన్ని తలపించింది. ఆరు ప్రధాన పార్టీలు, మిగతా 7లో

25 నుంచి శీతాకాల సమావేశాలు

- ఈ నెల 24న అఖిలపక్ష పార్టీల భేటీ..
- 25 నుంచి డిసెంబర్ 20 వరకు సమావేశాలు
- పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు

న్యూఢిల్లీ,నవంబరు 19 : పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు సమావేశాలు కొనసాగనున్నాయి. డిసెంబరు 20 వరకు సమావేశాలు జరపాలని నిర్ణయించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మిగతా 7లో



ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ఎదురవుతున్న సవాళ్లు!

మన దేశమే కాదు,ప్రపంచ దేశాలన్నింటినీకొన్ని అంశాలు భయపెడుతున్నాయి. వాటి స్థాయి,స్థానం ఒక్కొక్క దేశంలో ఒక్కొక్కరకంగా ఉన్నప్పటికీఅవి విసిరే సవాళ్లకు మనం సమాధానాలతో,పరిష్కార మార్గాలతో సిద్ధం కావాలి.ఆర్థిక,రాజకీయ అవినీతి, నేరాలు,హింస,ఆర్థిక మాంద్యం,ద్రవ్యోల్బణం,నిరుద్యోగం,పర్యావరణంలో మార్పులు, కాలుష్యం,ధరల పెరుగుదల,పేదరికం,సాంఘిక అసమానతలుమొదలైనవి ప్రధానంగా కనిపిస్తున్నాయని వివిధ అధ్యయన నివేదికలు హెచ్చరిస్తున్నాయి.ఇవి చాలావరకూ అన్ని దేశాల్లో ఉన్నప్పటికీ,కొన్ని దేశాలను కొన్ని సమస్యలు మరీ ఇబ్బంది పెడుతున్నాయి.ఫ్రాన్స్, కెనడా, అమెరికా, అర్జంటీనా ,ఆస్ట్రేలియా, జర్మనీ,బ్రిటన్, పోలాండ్, సింగపూర్,టర్కీతో మొదలైన దేశాలతో పాటుభారత్ లోని పరిస్థితులపైన కూడా అధ్యయనాలు జరిగాయి, పరిశోధనలు జరుగుతున్నాయి. కోవిడ్ ముప్పు,రష్యా -ఉక్రెయిన్ యుద్ధం మొదలైనవి తెచ్చిన కష్టాలు, చూపిన ప్రభావాలు అన్నీఇన్నీ కావు. మధ్యమధ్యలో వచ్చే వరదలు,భారీ వర్షాలు వంటిప్రకృతి వైపరీత్యాలుకూడా అదనపు తలనొప్పులుగా మారుతున్నాయి.ప్రకృతి వైపరీత్యాల వల్లకొన్ని వస్తువులు,వ్యవసాయ దిగుబడుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.నేరాలు,హింసతో ఫ్రాన్స్ ఉక్కిరిబిక్కిరవుతోంది.కెనడాలో పర్యావరణంలోవస్తున్న మార్పులు పెనుసవాళ్లు విసురుతున్నాయి.అర్జెంటీనా నుంచి భారత్ వరకూ అనేక దేశాలుద్రవ్యోల్బణాన్ని,ధరల పెరుగుదలనుఎదుర్కొంటున్నాయి. కోవిడ్ కాలంలో అమలుచేసిన ఉద్దీపన పథకాలు మన దేశంలో ద్రవ్యోల్బణం, అధిక ధరల సమస్యలను సృష్టించాయి.నిరుద్యోగం మన దేశం ఎదుర్కొంటున్నవాటిలోరెండో సమస్య.సంఘటిత రంగాల్లోనూ,అసంఘటిత రంగాల్లోనూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఇంకా ఎంతో మెరుగుపడాల్సివుంది.జాబ్ మార్కెట్ లోపోటీ పెరుగుతోంది.ఉద్యోగార్థుల సంఖ్య రోజురోజుకూ గణనీయంగా పెరుగుతోంది.దానితో సమానంగా ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ కల్పన జరగడం లేదు.నాణ్యత కూడా సవాలుగానే మారు తోంది. వీటన్నింటి విషయంలో ఇటీవల కాలంలో కొంత మెరుగుదల కనిపిస్తున్నా,అది సరిపోదు.వచ్చే త్రైమాసికంలోఉద్యోగ ఉపాధి రంగాల్లో, ద్రవ్యోల్బణంలో కొన్ని సత్ఫలితాలు రావచ్చునని కొందరు నిపుణులు జోస్యం చెబుతున్నారు. ప్రపంచంలోని 29దేశాలు ఆర్థికంగా మంచిదారిలోనే ప్రయాణం చేస్తున్నాయని వినవస్తున్న మాటలు కొంత ఆనందాన్ని కలిగిస్తున్నాయి.అందులో మనం కూడా వున్నామన్న సంగతి మరింత సంతోషాన్నిస్తోంది.సింగపూర్,భారతదేశం,ఇండోనేషియా దేశాల ఆర్థిక ప్రయాణంపైప్రపంచ ప్రజలు ఆశలు పెట్టుకుంటున్నారు.అందులో మనది అతిపెద్ద మార్కెట్.జపాన్,కొరియా దేశాల పరిస్థితి ఏమాత్రం బాగాలేదు.టర్కీ,నెదర్లాండ్స్ పరిస్థితి కూడా అంతే.అమెరికా, స్పెయిన్,కొలంబియాలో కొంత మెరుగైన వాతావరణం అలుముకుంటున్నా, ఆర్థికమాంద్యం భయపెడుతూనే వుంది. ఏదిఏమైనా 2023-24 ఆర్థిక సంవత్సరం సవాళ్ళను విసిరింది.2024-25 ప్రపంచం ప్రగతి వైపు నడుస్తుందని ఆకాంక్షిద్దాం. దీనికి తోడు సమాజం,పర్యావరణం,ప్రకృతి, మానవప్రకృతి ఎప్పటికప్పుడుకొత్త పాఠాలు నేర్పుతూనే వున్నాయి.ప్రస్తుతం,ఆర్థికంగా మనదేశం ఐదవ స్థానంలో వుంది. ఇక్కడి నుంచి నాల్గవ స్థానంత్వరలోనే చేరుకుంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మూడవ స్థానానికి ఎదగడానికి కూడా ఎక్కువ కాలం పట్టదని అభిలషిద్దాం.అగ్రస్థానం చేరాలన్నది మన మహదాశయం. ఆశనిరాశలు,వెలుగునీడల మధ్య సాగే కాలగమనంలో లోకమంతా చల్లగా వుండాలని కోరుకుందాం.సర్వేజనా సుఖినో భవంతు.

హద్దులు దాటుతున్న రాజకీయాలు!

రాజకీయమంటే అర్థం మారిపోయింది. అధికారం కోసం నానాగడ్డి తినేందుకు నేతలు వెనకాడడంలేదు. కేవలం విమర్శలే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారు. పరస్పర విమర్శల్లో పడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అటు అధికార పార్టీ..ఇటు విపక్ష పార్టీలు పక్కన పెడుతున్నాయి.ఎంత తీవ్రంగా తిట్టి పోసుకుంటే అంత గట్టిగా రాజకీయాలు చేస్తున్నామని భావిస్తున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు భ్రష్టు పట్టిపోతున్నాయి. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా అవి హద్దులు దాటడమే వికృత పరిణామానికి పరాకాష్టగా చూడాలి. భాషను ఎలా వాడుకోవాలో తెలియడం లేదు. ఎత్తులు పై ఎత్తులు వేయడం అవసరమే కానీ అలవికాని భాషలో విమర్శలతో దాడులు చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎదుటి వారి ఆస్తులపైనా, కుటుంబంపైనా దాడులు చేసే స్థితికి నేతలు రావడం సరికాదు. ఎదుటివారు ఎంతగా రెచ్చగొట్టేలా చేసినా..అంతకు పదింతలుగా అలాంటి పంథానే ఎన్నుకోవాలి. కానీ దాడులతో కట్టడి చేయాలనుకుంటే సరికాదు. నేతలు హుందాతనం కోల్పోతున్నారు. విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే అయినా అవి కూడా హద్దులు దాటుతున్నాయి. వాడరాని భాష వాడుతున్నారు. రాయరాని భాషలో మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో గతంలో దాడులు, ప్రతిదాడులు ఎప్పుడూ ఉండేవి కావు. అడపాదడపా క్షేత్రస్థాయిలో స్వల్ప ఘటనలు మాత్రమే చోటు చేసుకునేవి. కానీ ఇప్పుడా పరిస్థితి కానరావడం లేదు. అధికార పార్టీ, విపక్ష పార్టీ అన్న తేడా లేకుండా దాడులకు, ప్రతిదాడులకు తెగబడు తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. విమర్శలకూ ఓ హద్దు ఉండాలన్న ఇంగితాన్ని మరచి నేతలు ప్రవర్తిస్తున్నారు. తాజాగా మూసీ సుందరీకరణ, లగచర్ల, ఎపిలో రాజధాని, పోలవరం, విశాఖలో జగన్ అక్రమంగా నిర్మాణాలు వంటి విషయాల్లో నడిచిన డైలాగ్ వార్ కాస్తా దాడులకు దారితీస్తోంది. ఇది ముమ్మాటికీ అవాంఛనీయం. ఇలాంటి ఘటనలు జరగరాదు. అలాంటి పరిస్థితులకు రాజకీయ నాయకులు కారణం కారాదు. తెలంగాణలో ఏక్‌నాథ్ షిండే మాడల్ రాజకీయాలు చేస్తున్నారని బీజేపీపై విమర్శలు వస్తున్నాయి. బిఆర్ఎస్ రేవంత్ లక్ష్యంగా ఆయన పదవి ఊడిపోతుందని అంటున్నారు. లగచర్ల విషయంలో సామాన్యులకు నష్టం జరిగితే అడ్డుకోవాల్సిందే. విమర్శలను ప్రజలు ఆలోచించే విధంగా చేయాలి. నిజాలు ఉంటేనే మాట్లాడాలి.ఎలాంటి సంస్కార హీనత సరికాదు. ఎపిలోనూ ఇటీవల వైసిపి నేతల తీరు దారుణంగా ఉంది. ఐదేళ్లపాటు దాడులకు తెబడ్డారు. అక్రమంగా కేసులు బనాయించారు. నాయకులు యాత్రలు చేస్తుంటే అడ్డుకున్నారు. ఎక్కడ కాలు బయటపెట్టినా పోలీసులు నో చెప్పారు. సభలూసమావేశాలు నిర్వహించుకోకుండా చేసారు. కేసులు పెట్టి వేధించారు. విపక్షాలను అడ్డుకోవడం కోసం అనేక దుర్మార్గాల కు పాల్పడ్డారు. ఇప్పుడు ఎపిలో శాంతిభద్రతలు లేవంటూ గగ్గోలు పెడుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసంబ్లీకి వస్తామని అంటున్నారు. ఇంతకన్నా దారుణం ఉండదు. ఐదేళ్ల పాటు సిఎంగా చేసిన జగన్ నిబంధనలు తెలయకుండా,తన వైఫల్యాలను గుర్తించకుండా వ్యవహరిస్తున్నారు. గతంలో మల్లన్న సాగర్ విషయంలో నిరంకుశంగా వ్యవహరించి, రైతులపై కేసులు పెట్టిన బిఆర్ఎస్ ఇప్పుడు లగచర్ల విషయంలో నానాగడ్డీ కరుస్తోంది. ఫార్మాసిటీ పేరుతో బలవంతంగా భూములు లాక్కున్న కెటిఆర్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు. అయితే ఎప్పుడైనా, ఎక్కడైనా భూసేకరణ మాత్రం బలవంతంగా సాగరాదు. సామాన్య ప్రజలకు నష్టం జరగకుండా అడ్డుకోవాల్సిందే. సమస్యలను పెద్దవి చేసిచూపుతూ ..మొత్తంగా రాజకీయాల్లో హింసను జొప్పిస్తున్నారు. ఎవరిది పైచేయి అనేకన్నా అనేక సందర్భాల్లో అధికార పార్టీకి పోలీసులు వత్తాసుగా మారారు. దాడులకు తెగబడుతున్నా చూసీచూడనట్లుగా మిన్నకుంటున్నారు. మొత్తంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు శృతి తప్పుతున్నాయి. హద్దులు మీరుతున్నాయి. దాడులకు నేతలు తెగబడుతున్నారు. ఇది ఫ్యాక్షన్ తరహా రాజకీయం తప్ప మరోటి కాదు. వాంఛనీయం అస్సలు కాదు. ఇలాంటి వాటికి స్వస్తి చెప్పాలి. లేకుంటే ప్రజలు అయినా ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇక లగచర్ల విషయంలో ప్రభుత్వం పునరా లోచన చేయాలి. బలవంతపు భూసేకరణమాత్రంసరికాదు. తెలంగాణలో అనాగరిక రాజ్యం నడుస్తున్నదని, నియంతృత్వ పాలన కొనసాగుతున్నదని, ఏహోదా లేని సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి డిఫాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నట్లు బిఆర్ఎస్ ఆరోపిస్తున్నది. తెలంగాణలో అరాచక పాలనపై ప్రధాని మోదీ సహా రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు మొత్తంగా బీజేపీ ఎందుకు స్పందించటం లేదని కేటీఆర్ నిలదీస్తున్నారు.

వరద సాయంపై బురద రాజకీయం..

వరద సాయంపై బురద రాజకీయం చేస్తున్న వారికి ఈ గణాంకాలు అర్థం అవుతాయా?

నిబంధనల మేరకు పరిహారం... సిఎం ఆదేశాలతో మరికొంత సాయం... మానవీయ కోణంలో ఇంకొంత తోడ్పాటు... వంద శాతం నష్టపరిహారం అందింది. ఏ ఒక్కరినీ వదిలిపెట్టలేదు. ఒకటికి రెండు సార్లు అవకాశం ఇచ్చి మరీ వరద నష్టం గణన చేసారు. దేశ చరిత్రలోనే ఇంతకు ముందెన్నడూ లేని రీతిన విజయవాడ వరద బాధితులకు న్యాయం జరిగింది. ఒకటి రెండు కాదు, రూ.238.38 కోట్లు బాధితుల ఖాతాలకు నేరుగా చేరాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు తన నివాసాన్ని వదిలి, పది రోజులు బెజవాడ కలెక్టరేట్ ను కార్యాలయంగా మార్చుకుని పనిచేసారు. రాష్ట్ర యంత్రాంగం అంతటినీ బెజవాడలో మొహరింపచేసారు. పనులు పూర్తి అయ్యాకే ఇంటి ముఖం పట్టారు. అయినా ఆందోళనలు, ధర్నాలు, ఎందుకు జరుగుతున్నాయి? ప్రభుత్వం ఇంత చేసినా రాజకీయ స్వార్థం కోసం సగటు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నదెవరు? కేవలం తమ ఉనికిని కాపాడుకోవటమే ధ్యేయంగా వారిని ఎగదో స్తున్నదెవరు? నిజాలను పక్కదారి పట్టిస్తున్న వారికి వాస్తవ గణాంకాలు తెలుసా? ఎన్డిఆర్ఎఫ్ నిబంధనలను మించి సాయం అందిందని వారు గుర్తించగలరా? కొత్త జివోలు మంజూరు చేసి మరీ ప్రతి ఒక్కరికీ సాయం అందించేలా ముఖ్యమంత్రి తీసుకున్న చర్యల గురించి వారికి అవగాహన ఉందా? ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తున్న నాయకుల మాటలకు అడ్డుకట్ట పడవలసిన అవసరం ఉంది. ఈ క్రమంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అందిస్తున్న గణాంకాలు ఇలా ఉన్నాయి. విజయవాడ వరదలతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ నష్టపరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ మరో సారి స్పష్టం చేసింది. పరిహారం కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఇప్పటికీ అవకాశం ఉందని, నిజమైన బాధితులకు అండగా ఉండాలని సిఎం ఆదేశించారని అధికారులు తెలిపారు. కొందరు వ్యక్తులు ఎటువంటి వరద నష్టానికి గురి కాకున్న, ప్రభుత్వం అందిస్తున్న గణనీయమైన పరిహారం పొందాలన్న దురాశతో, కుట్రపూరితంగా ధర్నాల పేరిట ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకు వస్తున్నారని ఆశాఖ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిఎం ఆదేశాల మేరకు గణన సమయంలో ఇళ్లలో లేని వారికి పలు మార్లు అవకాశం కల్పించామని, అర్హుల జాబితాలను వార్డు సచివాలయాలలో ప్రదర్శించి పారదర్శకంగా వ్యవహరించామంటున్నారు. అప్పటికీ మిగిలి పోయిన వారి కోసం ప్రత్యేకంగా పిజిఆర్ఎస్ విధానాన్ని సృష్టించామని పేర్కొన్నారు. వరద ప్రభావిత వార్డులలో 100 శాతం సంతృప్తత లభించింది. నిజంగా ప్రభావితమైన ప్రతి ఒక్కరికీ ఉపశమనం లభిస్తుందని, ప్రభావితం కాని వారు వందసార్లు వచ్చి ధర్నా చేసినా వారు ఎప్పటికీ పరిహారం పొందలేరన్న విషయాన్ని గుర్తు ఉంచుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. ఎన్డిఆర్ఎఫ్ నిబంధనలను మించి వరద సహాయ పరిహారం చెల్లించామని, భారత దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా మొదటి, ఆపై అంతస్తులు, ద్విచక్ర వాహనాలు, చిన్న మధ్యతరహా పరిశ్రమలకు సైతం ముఖ్యమంత్రి సూచనలతో పరిహారం చెల్లించారు. భారీ వరదల కారణంగా విజయవాడ నగరంలో 2.09 లక్షల జనాభా నివసించే 32 వార్డుల్లో 11 వార్డులు (1, 30, 32, 57, 58, 59, 60,61,62,63 64) తీవ్రంగా ప్రభావితమయ్యాయి. జివో నెంబర్ 5ను అనుసరించి ప్రకృతి వైపరీత్యాల కారణంగా 2 రోజుల కంటే ఎక్కువ కాలం ఇళ్లు ముంపునకు గురైతే పరిహారంకు అర్హులుకాగా, వరద తీవ్రతను దృష్ట్యా ప్రభుత్వం జివో నెంబర్ 13 జారీ చేసి బాధిత కుటుంబాలకు పూర్తి స్థాయి ఉపశమనం లభించేలా పరిహారం చెల్లించేందుకు ప్రత్యేక ప్యాకేజీని నిర్దేశించింది. పెంచిన నష్టపరిహారం మేరకు నీట మునిగిన గ్రౌండ్ ఫ్లోర్ ఇళ్లకు రూ. 25,000, మొదటి అంతస్తు, పైన ఉన్న ఇండ్లకు రూ. 10,000, చిరు దుకాణాలకు రూ. 25, 000 చెల్లించారు. రూ. 40 లక్షల టర్నోవర్ కలిగిన చిన్న తరహా పరిశ్రమలు, నమోదిత వాణిజ్య సంస్థలకు రూ.50,000, రూ. 40 లక్షల నుండి రూ. 1.50 కోట్ల టర్నోవర్ కలిగిన వాటికి లక్ష, రూ.1.50 కోట్ల టర్నోవర్ కలిగిన సంస్థలకు లక్షన్నర, పాడైన ద్విచక్ర వాహనాలకు రూ. 3వేలు, ఆటో రిక్షాలకు పదివేలు, తోపుడు బండ్లకు రూ.20వేలు జమ చేసారు. దేశ చరిత్రకలోనే 1,46,318 మంది లబ్ధిదారులకు 238.38 కోట్లు ప్యాకేజీ ఇచ్చిన ఘనత రాష్ట్రానికి దక్కుతుంది. జిఎస్ డబ్ల్యుఎస్ ద్వారా 1,32,057 మందికి 221.48 కోట్లు, బ్యాంకు ద్వారా 12,615 మందికి 14.24 కోట్లు, ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ద్వారా 1,646 మందికి 2.66 కోట్లు, ఇళ్లు దెబ్బ తిన్న 98,489 కుటుంబాలకు రూ. 203.72 కోట్లు, వాహనాలు దెబ్బతిన్న 41,853 కుటుంబాలకు రూ. 16.30 కోట్లు, 5,976 ఎంఎస్ఎంఇ, నమోదిత వాణిజ్య సంస్థలకు 18.36 కోట్లు చెల్లించామని విపత్తుల నిర్వహణ శాఖ వివరించింది. నివాస గృహాలలో పాడైపోయిన సామాగ్రి, ఎలక్ట్రికల్ వస్తువుల రిపేర్లను ఎటువంటి సర్వీస్ ఛార్జీలు లేకుండా ప్లంబర్లు, ఎలక్ట్రికల్ వర్కర్లు, కార్పెంటర్లు ద్వారా ఉచితంగా పూర్తి చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయిడు మానవతా దృక్పథంతో ఈ పనులను సైతం ప్రభుత్వమే చేపట్టాలని ఆదేశించారు. బీమా చేయబడిన వాహనాల నష్టాలు, ఆస్తులకు సంబంధించిన అన్ని క్లెయిమ్‌లను పరిష్కరించేందుకు భీమా కంపెనీల వారితో సిఎం స్వయంగా సంప్రదింపులు జరిపి 98 శాతం బీమా క్లెయిమ్‌లు పూర్తి చేసేలా చర్యలు తీసేకున్నారు. సిఎం తన ఇంటిని సైతం వదిలిపెట్టి స్వయంగా వరద ప్రభావిత ప్రాంతాలలో బసచేసి సహాయ చర్యలను నిత్యం పర్యవేక్షిస్తూ వచ్చారు. వరద ఉపశమన చర్యల కోసం మొత్తం రాష్ట్ర యంత్రాంగం, ప్రజాప్రతినిధులు మొహరించి బాధితులు ఇళ్లకు చేరిన తరువాతే వారంతా తమ ప్రాంతాలకు బయలు దేరారు. ఇంతటి సామూహిక ప్రతిస్పందన, సమిష్టి బాధ్యతకు ప్రభుత్వాధినేత తీసుకున్న చర్యలే కారణమన్నది జగమెరిగిన సత్యం. కాని కొందరు పని గట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లుతున్నారు. లెక్కలు అన్ని తెలిసినా తెలియనట్లు నటిస్తున్నారు. నిజం నిప్పు లాంటిది. సత్యం నినదించుగాక.

రవి కుమార్ బొప్పన
సీనియర్ పాత్రికేయులు

మసక బారుతున్న పాల బుగ్గల పసి బాల్యం

ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం ప్రతి సంవత్సరం నవంబరు 20న ప్రపంచవ్యాప్తంగా జరుపు కుంటారు. బాలల హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కలిగించి, పిల్లలు తమ భావాలను, సమాచారాన్ని పంచు కోవడాన్ని, పరస్పర అవగాహనను పెంచు కోవాలన్న ఉద్దేశ్యంతో ఈ దినోత్సవం నిర్వహించ బడుతున్నది. 1954, డిసెంబరు 14న ఐక్యరాజ్య సమితి సాధారణ సభ 1956 నుంచి ప్రపంచ బాలల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం వేడుకగా నిర్వహించాలని అన్ని దేశాలకు సూచించింది. 1959, నవంబరు 20న ఐక్యరాజ్య సమితి జనరల్ శాసనసభ బాలల హక్కుల ప్రకటనను ఆమోదించింది..1989, నవంబరు 20న బాలల హక్కుల పై సంప్రదాయ ఆచరణను ఆమోదించింది. చాలా దేశాలు ఐక్యరాజ్య సమితి జనరల్ శాసనసభ సూచించిన నవంబరు 20 న ప్రపంచ బాలల దినోత్సవంగా పాటిస్తున్నారు. అయితే ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విధి లేక బాల కార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరి కొందరు బాలలు తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారమయం చేసుకుంటున్నారు.ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హొటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపుతున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పుడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ - ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమిత మవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించుకునే యాజ మాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించక పోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగ జేస్తున్నది.28వ అధికర ణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణిం చాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాద కరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియ మించడం నిషేధించా లని రాజ్యాంగం ఆదేశం చింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలా మంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠ శాలలో నమోదు కాని, మధ్యలో మాని వేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవత్సరం నవంబర్ 24 నుండి 29 వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్రమాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవ గాహన కలిగించాలి. బాల కార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాదనపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.

రామ కిష్టయ్య సంగనభట్ల

సముద్రస్నానం-సహాయం

దేవాలయాలను తీర్థాలను దర్శించి సేవించాలని చాలామందికి కోరికగా ఉంటుంది. ఈనాటికీ చాలామంది పుణ్యనదీస్నానం కొరకు మహామాఖం, కుంభమేళా వంటి ఉత్సవాలకు వేల సంఖ్యలో వస్తుంటారు. తీర్థస్నానం వల్ల మన పాపములు తొలగి మనస్సుకు శాంతి చేకూరుతుంది."కేవలం సముద్ర దర్శనమే మహా పుణ్యం." సాధారణ రోజులలో సముద్ర స్నానం చెయ్యరాదు. అది కేవలం అమావాస్య, పౌర్ణమి, గ్రహణాల వంటి రోజులలో మాత్రమే చెయ్యాలి. కాని రామేశ్వరం, తిరుప్పులని, వేదారణ్యం, ధనుష్కోటి వంటి క్షేత్రములలో సంవత్సరంలో ఎప్పుడైనా సముద్రస్నానం చేసి పుణ్యం ఆర్జించవచ్చు.ఒకసారి కంచి పరమాచార్య స్వామివారు తమిళనాడు మొత్తంగా విజయయాత్ర చేస్తున్నారు. ఆడి(ఆషాడం) అమావాస్య దగ్గర పడుతుండడంతో వేదారణ్యంలో సముద్ర స్నానం చెయ్యాలని ప్రణాళిక వేశారు. 'కారణం లేకుండా శ్రీరాముడు ఒక్కమాట కూడా మాట్లాడడు' అని ప్రతీతి. అలాగే సన్యాసులు కూడా అక్కరలేని విషయాలు మాట్లాడడం, నిష్ఫలమైన పనులు చెయ్యడం అన్నది వారి వద్ద ఉండదు.మహాస్వామివారు వేదారణ్యం చేరేదారిలో కొన్ని ఊళ్ళల్లో మకాం చేస్తూ యాత్ర సాగిస్తున్నారు. అలా ఒక ఊరిలో, ఆకలిగొన్న వ్యక్తి ఒకరు స్వామి దర్శనానికి వచ్చాడు. స్వామివారు మఠం మేనేజరును పిలిచి "అతనికి మంచి ఆహారం పెట్టి, ఒక పంచ,ఉత్తరీయం ఇమ్మ"ని ఆదేశించారు. మేనేజరు స్వామివారి ఆదేశాన్ని పాటించి "అతనికి మీరు చెప్పినవన్ని ఇచ్చాము. పంపెయ్యమంటారా?" అని అడిగారు. స్వామివారు వెంటనే, "అతణ్ణి మఠ ప్రముఖునిగా చూసుకుంటూ, రాజభోగాలను కల్పించ"మని ఆదేశించారు. మేనేజరుకు ఏమీ అర్థం కాకపోయినా స్వామివారి ఆదేశాన్ని పాటిస్తూ అతణ్ణి యాత్రలో తమతోపాటు ఉండమన్నారు."అతనికి భోజనం ఇచ్చారా? బాగా చూసుకుంటున్నారా?" అని మహాస్వామివారు మేనేజరుతో ప్రతిరోజూ అడిగి తెలుసుకునేవారు. రోజులు గడుస్తున్నాయి. హఠాత్తుగా ఒకరోజు అతను మఠానికి తాగి వచ్చాడు. భగవంతుణ్ణి దూషించాడు. మఠ ఉద్యోగులను తిట్టాడు. ఆఖరికి కూడుగుడ్డ ఇచ్చిన పరమాచార్య స్వామిని కూడా తూలనాడాడు. మేనేజరుకు కోపం వచ్చి అతని ప్రవర్తనను మహాస్వామికి విన్నవించారు. "అతణ్ణి పంపేద్దాం పెరియవ" అని స్వామిని అర్థించారు.స్వామివారు ఏమీ కొప్పడక గట్టిగా నవ్వారు. "స్వామీ! అతణ్ణి పంపెయ్యనా?" అని మేనేజరు మరలా అడిగారు. కాని స్వామివారు అందుకు ఒప్పుకలేదు.ఆరోజు ఆడి అమావాస్య. స్వామివారు వేదారణ్యంలో సముద్రస్నానం చేయడానికి వస్తున్నారని తెలిసి వేలమంది భక్తులు వచ్చారు. ఆడి అమావాస్య రోజు సముద్ర స్నానం పుణ్యప్రదం. అందునా 'నడయాడుం దైవం' పరమాచార్య స్వామితో కలిసి చెయ్యడం అత్యంత పుణ్యప్రదం. దాంతో తీరం అంతా లక్షలాదిమంది భక్తులతో నిండిపోయింది. భక్తితో ఎంతో మంది వృద్ధ మహిళలు కూడా తీరం వెంబడి నిలుచున్నారు. పరమాచార్య స్వామివారు సముద్రం దగ్గరకు వచ్చారు. అందరూ స్వామివారికి నమస్కరించగా స్వామివారు సముద్రంలోకి నడిచారు. స్వామివారిని అనుసరిస్తూ అక్కడున్న వృద్ధ మహిళలతో పాటు అందరూ లోపలి నడిచారు.అంతే ఒక్కసారిగా వచ్చిన ప్రచండమైన అలల తాకిడికి ఆ వృద్ధ మహిళలు కొంతమంది సముద్రంలోకి కొట్టుకుపోయారు. అందరూ ఏం చెయ్యాలో పాలుపోక చేష్టలుడిగి నిలుచున్నారు. అంతటి భయంకరమైన అలలను కూడా లెక్క చెయ్యకుండా ఒక వ్యక్తి వెంటనే సముద్రంలోకి దూకి ఆ ఆడవారిని అందరినీ ఒడ్డుకు లాగి రక్షించాడు. ఆ వ్యక్తి మరెవరో కాదు. మఠంలో అందరిని ఇబ్బందులు పెడుతున్న ఆ తాగుబోతు!ఈ సంఘటనను చూడగానే మహాస్వామివారు మేనేజరు వంక తిరిగి ఒక చిన్న నవ్వు నవ్వారు. మేనేజరు పరుగున వచ్చి స్వామివారి పాదాలపై పడ్డాడు.సన్యాసులు భవిష్యత్తును దర్శించగల దీర్ఘదర్శులు. వారు చేసే ప్రతి క్రియలో కొన్ని వేల కారణాలు/నిజాలు ఉంటాయి. మనం వాటిని లోతుగా పరిశీలిస్తేనే వారి పూర్ణ అనుగ్రహాన్ని పొందగలము.

సేనాధిపత్యం రమేష్

నేను దత్త భక్తుడినే..

నిరాధారోపణలతో భక్తులు విశ్వాసాలు దెబ్బతీయెద్దు

కోర్టు తీర్పును వక్రీకరించడం సబబు కాదు

కాకి హరిబాబు వెల్లడి

తొట్టంబేడు, నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక): నేనుకేవలం దత్త భక్తుడినే. పరిశ్రమలరాకతో ఆలయానికి ఏర్పడిన ఇబ్బందిని తొలగించడానికి కోర్టుకు వెళ్లాం. ఆలయానికి 50 సెంట్లను భూమిని కేటాయిస్తూ తీర్పు వచ్చింది. ఈ తీర్పును కూడా వక్రీకరిస్తూ కొంత మంది గుడి పరివార సభ్యులుగా చేసిన ఆరోపణలను ఖండిస్తున్నాను. ఆలయాన్ని గ్రామానికి అప్పగించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని గ్రామ పెద్దలు నిర్ణయం మేరకు వారు ఎవరినైనా ఆలయంలో పూజారిని నియమించుకోవచ్చు అని నేను కేవలం దత్త భక్తుడుగా ఆలయానికి వచ్చి పూజలు చేసుకుంటానని తెలిపారు. భక్తుల విశ్వాసాలను దెబ్బతీసేలా నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదంటూ మంగళవారం శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో గ్రామస్తులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాకి హరిబాబు వెల్లడించారు. తొట్టంబేడు మండలంలోని రౌతుసూరమాల గ్రామ సమీపంలో నిర్మించిన దత్తాత్రేయ స్వామి ఆలయ విషయంలో వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. ఈ అంశంలో హరిబాబు కోర్టు తీర్పును కూడా వ్యతిరేకిస్తూ తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నాడని, న్యాయం చేయాలని ఆలయ పరివార సభ్యులు విలేకరుల సమావేశం నిర్వహించి కోరారు. ఇందుకు స్పందనగా కొంత మంది గ్రామస్తులతో కలిసి హరిబాబు విలేకరుల సమావేశం నిర్వహించి తమ వాదనను వినిపించారు. రౌతుసూరమాల గ్రామ పరిసరాల్లో పరిశ్రమలు రావడంతో ఆలయానికి కేటాయించబడిన స్థలాన్ని స్వాధీనం చేసుకునే పక్షంలో ఆలయ పరిరక్షణ నిమిత్తం ఒక భక్తుడిగా కోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. ఈ నెల 16వ తేదీన కోర్టులో ఆలయానికి అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. కానీ

హరిబాబుకు అనుకూలంగా కాదని స్పష్టం చేశారు. కోర్టు తీర్పు అనంతరం కొంతమంది రెవెన్యూ అధికారులు తనను బెదిరింపులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కొన్ని పత్రికల్లో వార్తలు రావడం జరిగిందన్నారు. కానీ తాను అనుకూలంగా రాయించినట్లు ఆరోపించడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. ఒక భక్తుడిగా పాత్రికేయులు కోర్టు తీర్పు విషయమై అడిగిన వివరాలను చెప్పానని తెలిపారు. దీనిని వక్రీకరిస్తూ తనపై నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఆలయం తన పేరుమీద లేదన్నారు. కేవలం ఒక భక్తుడిగా బాధ్యతగా భారం అయినప్పటికీ దత్త భక్తుడుగా మాత్రమే ఆలయం కోసం పోరాటం చేశానని తెలిపారు. ప్రస్తుతం ఈ ఆరోపణల నేపథ్యంలో ఆలయాన్ని గ్రామానికి అప్పగించి తాను ఒక భక్తుడిగా కొనసాగుతానని స్పష్టం చేశారు. ఇక ఈ విషయంలో తనపై లేనిపోని ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలకు ఉపక్రమించాల్సి వస్తుందని తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో హరిబాబు తో పాటు అనూష ,వినయ్, సుదీర్ ,శ్రీనివాసులు, తదితరులు, పాల్గొన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని అధికారులకు వినతి

సంకిటిపూరు నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక) : నంద్యాల జిల్లామిదుతూరు మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక అధ్యక్షంలో నిర్వహిస్తున్న పీడీ. జనార్ధన్. సీతమ్మ. భాస్కర్ నాయుడు.గారికి ఏపీ రైతు సంఘం అధ్యర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం ఏపీ రైతు సంఘం జిల్లా నాయకుడు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. ఫీల్డ్ అసిస్టెంట్ ల పై రాజకీయ వేధింపులు ఆపాలని అవినీతికి పాల్పడిన వారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే మంజూరు చేయాలని పని దినాలు 200 రోజులు పెంచాలని రోజువారి దినసరి కూలీ 600 రూపాయలు,ఇవ్వాలనికోరారు, వంద రోజులు దాటిన ప్రతి ఒక్కరికి పనులు చూపించి వనిమిత్తం ఇవ్వాలని, మెత్తని ప్రాంతాల్లో పనులు చేపట్టాలని పనులు చేసే దగ్గర టెంట్లు మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని N.R.G.S నిధుల ద్వారా రైతులకు అనుసంధానం చేసి పొలాల్లో పనులు ఎరువుకోవడానికి ఉపాధి కూలీలను ఏర్పాటు చేయాలన్నారు పని దగ్గర ఫేస్ యాప్ సూర్లద్దు చేయాలని, రాజోళ్ళ వేసవి కాలంలో రెండు పూటల పనిని రద్దు చేయాలని కోరారు,చెరువుల కుంటలు చెక్కుడాములు తదితర వాటిలో కూలీలకు పనులు కల్పించాలన్నారు, దీనికి తోడు గ్రామీణ ప్రాంతాల్లో ఐదు కిలోమీటర్ల పరిధి ఉంటే రవాణా చార్జీలు ఇవ్వాలని ఉన్న దానికి అమలు చేయడం లేదన్నారు ఐదు కిలోమీటర్ల పరిధిని తగ్గించి రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్న రవాణా చార్జీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు కటే పోగు సోమన్న. కురువ పెద్ద రాముడు తిరుపాలు నాగరాజు శేషన్న రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీతోనే వన్నె కులానికి ఆదరణ

సి.ఆర్.రాజన్, మిన్నల్ రవి

శ్రీకాళహస్తి, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపన తరువాతనే వన్నె కులానికి ఆదరణ లభించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వన్నె కుల క్షత్రియ కానీ కానీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన సి.ఆర్.రాజన్ మరియు డైరెక్టర్ మిన్నల్ రవి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వెనుకబడిన కులాలు అన్ని రంగాలలో సాధికారత సాధించడానికి అవసరమైన అన్ని అవకాశాలను అందించి, ఆదరిస్తున్న తెలుగుదేశం పార్టీ, జాతీయ అధ్యక్షుడు మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీర్వాద బలంతో, ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యాలను సాధించడానికి తామంతా సమిష్టిగా, క్రమశిక్షణతో పనిచేస్తామని సి.ఆర్.రాజన్ పేర్కొన్నారు.గత ఎన్నికలలో టిడిపి మరియు జనసేన ప్రకటించినట్లు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు, పాడి పరిశ్రమల్లో రాణించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకొని వన్నె కుల క్షత్రియుల సంక్షేమం, అభివృద్ధికి చంద్రబాబునాయుడు గారు కృషి చేయాలని సి.ఆర్.రాజన్ కోరారు. గత వైసిపి ప్రభుత్వ అకృత్యాలు, దౌర్జన్యాలకు బలైన అనేక సంఘటనలను దృష్టిలో ఉంచుకొని, బిసి వర్గాల వారికి చట్టపరమైన రక్షణ కల్పించడానికి అవసరమైన రక్షణ చట్టాన్ని అతి త్వరలోనే తీసుకురావడానికి చంద్రబాబు నాయుడు గారు కృషి చేస్తున్నారని మిన్నల్ రవి పేర్కొన్నారు. వన్నె కుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ మరియు డైరెక్టరుగా నియమితులైన సి.ఆర్.రాజన్, మిన్నల్ రవి మరియు బాలసుబ్రహ్మణ్యం లకు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకుడు పేట బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యం.యస్. రెడ్డి, చంద్రా రెడ్డి, మణి కంఠ తదితరులు పాల్గొన్నారు.

కదిలిన రెవెన్యూ యంత్రాంగం

చోడవరం శ్మశాన దారిపై సమగ్ర సర్వే

తొట్టంబేడు, నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక): తొట్టంబేడు మండలంలోని చోడవరం గ్రామ శ్మశాన దారి సమస్యపై రెవెన్యూ అధికారుల్లో చలనం వచ్చింది. ఆ గ్రామ శ్మశాన దారిని కాపాడాలంటూ ఇటీవల తొట్టంబేడు మండల టీడీపీ బీసీ విభాగం అధ్యక్షులు సురేంద్రబాబు యాదవ్ శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ మేరకు స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కరించాలంటూ తహశీల్దార్ మధుసూదన్ రావును ఆదేశించారు. ఆ మేరకు ఆయన మంగళవారం మండల సర్వే బృందాన్ని చోడవరంకు పంపి శ్మశాన దారిపై సమగ్ర సర్వే చేయించారు. దారి పొడవునా హద్దు రాళ్లు నాటించారు. 1948 నుంచి శ్మశాన దారిగా వినియోగంలో ఉన్నట్లు రెవెన్యూ రికార్డుల్లో స్పష్టంగా ఉందని సర్వేయర్ హరి తెలిపారు. 3 అడుగుల మేర ఉన్న ఈ దారిని రైతులు క్రమంగా అనుభవంలోకి తెచ్చుకున్నట్లుగా తెలుస్తోందని అన్నారు. ఇకపై ఈ దారిలో ఎలాంటి కార్యకలాపాలకు పాల్పడినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చంద్రారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభివృద్ధే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

రోగులకు పట్ల సేవా భావంతో పనిచేయాలి : ఎమ్మెల్యే కోట్ల

బేతంచెర్ల , నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): రోగులకు పట్ల సేవ భావంతో పనిచేయాలి డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం బేతంచెర్ల పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. డోన్ ఎమ్మెల్యే తనయుడు రాష్ట్ర టిడిపి యువ నాయకులు కోట్ల రాఘవేంద్ర రెడ్డి సహకారంతో వైద్యశాలకు 15 మంచాలు,బెడ్లు,ఐవి స్టాండ్స్ ను తమ సొంత నిధులతో అందచేశారు.అనంతరం వైద్యశాల అభివృద్ధి పై డాక్టర్ సాగారికతో చర్చించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యశాలకు వచ్చే రోగుల పట్ల సేవ భావంతో పనిచేసి వైద్యశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. రోగులకు మెరుగైన సౌకర్యాల కోసం వైద్యశాలకు జెనరేటర్,ఆర్ ఓ ప్లాంట్,బెడ్ సైడ్ రాక్స్,సి ఆర్ మెషిన్,ఎక్స్ రే,యూ ఎస్ జి మెషిన్ తప్పనిసరిగా అవసరమని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే జిల్లా వైద్యాధికారులతో మాట్లాడి త్వరలో మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.వైద్యశాల ఆవరణంలో ఉన్న వాటర్ ట్యాన్క్ వాటర్ ను వైద్యశాలలో ఉపయోగించుకొనుటకు పైపు లైన్ నిర్మాణం చేపట్టాలని కమిషనర్ హరి ప్రసాద్ కు సూచించారు.ముందుగా టీడీపి సభ్యత్వం నమోదు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ మండలోని 20వేలు సభ్యత్వం నమోదు టార్గెట్ గా పూర్తి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్ల నాగయ్య , మాజీ ఎంపీపీ సోమశేకర్ రెడ్డి ,బుగ్గన ప్రసన్నలక్ష్మ , ఆనంద్ రెడ్డి, తిరుమలేష్ చౌదరి,బుగ్గన ప్రభాకర్ రెడ్డి, వారల రాముడు , లొద్ద రామమద్దయ్య ,ఆయా గ్రామాల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

గూడూరు నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక): గూడూరు గమళ్ళపాలెం వద్ద మై ఫ్రెండ్స్ అసోసియేషన్ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ శరత్ చంద్ర పుట్టినరోజు సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు దాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా జే.వి.వి. ఉపాధ్యక్షులు చెంచు నారాయణ మాట్లాడుతూ శరత్ చంద్ర ఏం.బి.బి.ఎస్ నాలుగో సంవత్సరం చేస్తున్నాడని అతని పుట్టిన రోజు సందర్భముగా మైఫ్రెండ్స్ అసోసియేషన్ వృద్ధాశ్రమములోని వారికి భోజనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. మా సొంత సంస్థ జనవిజ్ఞాన వేదిక ద్వారా ఈ కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చెంచు నారాయణ,పురుషోత్తమ రావు, గుర్రం విజయబాబు, ఇబ్రహీం, ఆశ్రమ నిర్వాహకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని వృద్ధుడు మృతి

గూడూరు నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): గూడూరు రూరల్ పరిధిలోని గొల్లపల్లి గ్రామం వద్ద ఆటో ఢీకొని వృద్ధుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. రూరల్ ఎస్. ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు బాలయ పల్లి మండలానికి చెందిన అల్లం ఈశ్వరయ్య(60) గేదెల కోసం వెతుక్కుంటూ గొల్లపల్లి రోడ్డులో వస్తుండగా , వెంకట గిరి నుండి గూడూరు వైపు కు వెళ్తున్న ఆటో వెనక వైపు నుండి డీ కొనడంతో అక్కడిక్కడే మృతి చెందాడు అని పేర్కొన్నారు. మృత దేహాన్ని పంచనామా నిమిత్తం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

వై.ఎస్ షర్మిలకు కృతజ్ఞతలు తెలిపిన ఎంఎస్ బాబు

బంగారుపాళ్యం, నవంబరు 19 (ఆంధ్రపత్రిక) : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ మరియు పూతలపట్టు నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియమితులైన పూతలపట్టు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యానాదుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

చౌడేపల్లి, నవంబరు 19 (ఆంధ్రపత్రిక) : మండలంలో యానాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తహసిల్దార్ హనుమంతు తెలిపారు. మంగళవారం మండలంలోని దిగువపల్లి, పంచాయతీ నెట్టిబండ యానాది కాలనీని ఆయన సందర్శించారు. గ్రామంలోని 18 మంది పిల్లలకు జనన ధ్రువీకరణ పత్రాలు అందించారు. వారందరికీ ఆధార్ కార్డులు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా గ్రామంలో ఎదుర్కొంటున్న పలు సమస్యల సాధనకు కృషి చేస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ గుణశేఖర్, పంచాయితీ కార్యదర్శి పవన్, తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత శుభ్రతతో పాటు

పరిసరాల పరిశుభ్రత అవసరం : డాక్టర్ పవన్

చౌడేపల్లి, నవంబరు 19 (ఆంధ్రపత్రిక) : వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత అవసరమని వైద్యాధికారి డాక్టర్ పవన్ అన్నారు.మంగళవారం మండలంలోని పంచాయతీ కేంద్రం పుదీపట్ల, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అంటువ్యాధుల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వ్యాప్తి చెందే రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం ఉన్నత పాఠశాలలోని వంట గదులను సందర్శించారు.పాఠశాలలో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు పద్మజ, ఎంపీహెచ్ఈఓ హరి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమం

పెద్ద దోర్నాల, నవంబరు 19 (ఆంధ్రపత్రిక) : పెద్ద దోర్నాల మండలంలోని చిన్నదోర్నాల, జమ్మిదోర్నాల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామంలోని మినుము,కంది, జొన్న పంటలను క్షేత్ర పర్యటన నిర్వహించి పంటలపై అవగాహనా కల్పించడం జరిగింది. మినుము పంటలో ఆకు చుట్టు పురుగు నివారణకు క్లోరైఫీరిఫోస్ 3ఎంఎల్ మరియు వేప నూనె 5ఎంఎల్,ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని తెలిపి,వేప గింజల కాషాయం తయారీ విధానం గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. రబీ కాలంలో సాగు చేసిన పంటలకు ఈ పంట నమోదు చేసుకోవాలని,అలాగే ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం కింద మినుము, జొన్న,మొక్క జొన్న, వరి, ఎండు మిరప, శెనగ పంటలకు పంటల భీమా పథకం సిఎస్ సి సెంటర్ నందు15-12-2024వ తేది లోపల రైతులు నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఏ.చైతన్య కుమార్, విఏఏ యం.రాజేంద్ర ప్రసాద్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలి

న్యాయ శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే బివి

ఎమ్మిగనూరు నవంబరు 19 (ఆంధ్రపత్రిక) : పట్టణంలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలని న్యాయవాదులు లక్ష్మి నారాయణ రెడ్డి. ఎంకె. గురురాజ్ రావు. నర్సిరెడ్డి. రషిద్. రామకృష్ణ లు పేర్కొన్నారు. సోమవారం అమరావతి సచివాలయం నందు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు సంఘం ప్రతినిధులు బృందం న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు అవసరం, ఆవశ్యకతలపై న్యాయవాదుల సంఘం ప్రతినిధులు మంత్రికి వివరించారు.దివంగత టిడిపి నేత బివి మోహన్ రెడ్డి తో తనకు ఉన్న వ్యక్తిగత అనుబంధం ను మంత్రి ఫరూక్ ఎమ్మెల్యే జయ నాగేశ్వరరెడ్డి తో పంచుకున్నారు. ఉమ్మడి ఏపీలో తెలుగుదేశం ప్రభుత్వంలో బివి మోహన్ రెడ్డి తో కలిసి కీలకమైన మంత్రిత్వ శాఖలకు ప్రాతినిధ్యం వహించడం, ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులకు సంక్షేమ కార్యక్రమాలకు తామిద్దరం చేసిన కృషిని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుపై వీలైనంత త్వరగా కార్యాచరణ బద్ధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి కి , న్యాయవాదుల సంఘం ప్రతినిధులకు మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

8వ తేదీ జరుగు సదస్సును జయప్రదం చేయండి

అఖిల పక్షం నాయకుల పిలుపు

కడప నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని, కడప బెంగళూరు రైల్వే పనులు పూర్తి చేయాలని, పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల సాధనకై డిశంబర్ 8 వ తేది కడప నగరంలో ఇంజనీర్ భవన్ లో జరుగు సదస్సును జయప్రదం చేయాలనీ ఆర్ ఆర్ ఆర్ కేఫ్ లో కరపత్రం విడుదల చేయడం జరిగింది. అనంతరం అఖిలపక్షం కమిటీ నాయకులు నారాయణరెడ్డి, సి.ఆర్.వి.ప్రసాద్, సత్తార్ మాట్లాడుతూ విభజన చట్ట ప్రకారం కడప జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన ఉక్కు పరిశ్రమ కై ఏ ఒక్క పార్టీ కూడా చిత్తశుద్ధితో కృషి చేయడం లేదని విమర్శించారు.ఉక్కు పరిశ్రమ ఏర్పాటు జరిగితే ప్రత్యక్షంగా పరోక్షంగా లక్ష మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఉక్కు పరిశ్రమ మూడు ప్రదేశాలలో భూమి పూజ జరిగింది కానీ నిర్మాణ పనులు మాత్రం జరగకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు హామీలకే పరిమితం అవుతు న్నారు తప్ప రాయలసీమ అభివృద్ధి కోసం ఏమాత్రం చిత్తశుద్ధితో పనిచేయలేదని ధ్వజమెత్తారు అంతేకాకుండా ఎన్నో ఏళ్లుగా కడప బెంగళూరు రైల్వే పనులు జరగడం లేదని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తిసుకొని త్వరగతిన రైల్వే పనులు పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.అదేవిధంగా పెండింగ్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేసి రాయలసీమ ప్రాంతాల ప్రజలకు,రైతులకు తాగు, సాగునీరు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని వారు కోరారు. వెనుకబడిన రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలు అభివృద్ధి జరిగే అవకాశం ఉందన్నారు. కావున కడప ఉక్కు, రైల్వే లైన్, పెండింగ్ ప్రాజెక్టు సాధనకై కోసం జరుగు సదస్సులో ప్రజలు, యువత, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలనీ కోరారు. ఈ సమావేశంలో అఖిల పక్షం కమిటీ నాయకులు గుర్రప్ప సుబ్బరాయుడు, జయవర్ధన్,శంకర్, రవిశంకర్ రెడ్డి, సగిలి రాజేంద్ర ప్రసాద్,అంజనేయులు దస్తగిరి, దాదాపీర్ తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమలోని సంస్థలను తరలించడం అన్యాయం

ఆర్.సిపి రవిశంకర్ రెడ్డి, సిపిఐ గాలి చంద్ర

కడప నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): రాయలసీమలో ఏర్పాటై ఉన్న వివిధ సంస్థలను అమరావతికి తరలించాలని చూస్తే, రాయలసీమలోని అన్ని పార్టీల, ప్రజాసంఘాల ప్రతినిధులను ఐక్యం చేసి ప్రత్యక్షంగా ఉద్యమిస్తామని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు.మంగళవారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎక్కడా జరగని అన్యాయం ఒక రాయలసీమ ప్రాంతానికే జరుగు తుందని గత ఐదేళ్ల కాలంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పరిశ్రమలను శిక్షణ సంస్థలను, రాయలసీమలో నెలకొల్పితే కూటమి ప్రభుత్వం దానిని అమరావతికి తరలించకపోవడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు,ఎం ఎస్ ఎం ఈ 250 కోట్ల కేంద్ర నిధులతో కడపలో ఏర్పాటు చేస్తే, దానిని అమరావతికి తరలించ డానికి జీవో నెంబర్ తీసుకొచ్చారని, కర్నూల్ లో మానవ హక్కుల, లోకాయుక్త కార్యాలయం, సిపిఐ కోర్టు, బ్యాంకుల విలీనం పేరుతో కడపలోని ఆంధ్ర గ్రామీణ ప్రగతి బ్యాంక్ అమరావతికి తరలించాలని చూస్తున్నారని వారు మండిపడ్డారు.ఈ సమావేశంలో సి పి నగర్ కార్యదర్శి మక్బూల్ బాషా, లోక్ సత్తా, జనతాదళ్ నాయకులు ప్రతాప్ రెడ్డి, కృష్ణయ్య, విద్యుత్ రిటైర్డ్ నాయకులు గుర్రప్ప, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకటేష్, మడగలం ప్రసాద్, రమేష్, ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు.

యువత మంచి మార్గంలో నడవాలి : బ్రదర్ పి.రవితేజ

కడప నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): నగరం కృపా కాలనీకి చెందిన బ్రదర్ పి.రవితేజ మంగళవారం ప్రకాష్ నగర్ లోని రక్షణ మినిస్ట్రీస్ వారు పాస్టర్ అబ్రహం ప్రిన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రిస్మస్ వేడుకలు పురస్కరించుకొని పి.రవితేజ హాజరై మాట్లాడుతూ యువతి యువకులు ప్రతి ఒక్కరూ పాఠ్య పుస్తకాలతో పాటు దైవభక్తిలో ఎదగాలని, చెడుకు దూరంగా వుండి తల్లిదండ్రులను, పెద్దలను గౌరవిస్తూ విద్యావంతులై, నీతి మార్గంలో నడుస్తూ ఆధ్యాత్మికంగా ఏదగలన్నారు. ముఖ్యంగా పాపులను సన్మార్గంలో నడిపించేందుకే యేసుక్రీస్తు ఈ లోకంలో జన్మించా డని, ఆయన లోక రక్షకుడని, క్రీస్తు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసు కొని సత్యం వైపు అడుగులు వేసి, తమకు తోచిన దాట్లో పొరుగు వారికి సహాయం చేస్తూ, దేవున్ని మహిమ పరచాలని దైవ వర్తమానాన్ని అందించారు. రాజుల కొరకు అధికారుల కొరకు, ప్రజల క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం స్థానిక సంఘ సేవకు రాలు మణెమ్మ, కుమారుడు పాస్టర్ అబ్రహం ప్రిన్స్ లు మాట్లాడుతూ పి.రవితేజ చిన్న వయస్సులో దేవుని దయ యందును, మను షుల దయ యందును ఎదుగుతూ చక్కని దైవ వర్తమానం అందిం చారని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు జాన్సన్, అబ్రహం, సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

నగర కార్యదర్శి యన్ వెంకట శివ

కడప నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక) : చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అర్హులైన పేదలందరికీ నగరంలో 2 సెంట్ల ఇంటి స్థలం, ఇంటి నిర్మా ణంకు రూ.5 లక్షల రూపాయలు వెంటనే మంజూరు చేయాలని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకటశివ డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు ఇళ్ల స్థలాల అర్హుల జాబితా,పంపిణీ పై కసరత్తు చేయాలన్నారు.గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇస్తే ఆయా ఇళ్లస్థలాలు నగరానికి సుదూరంగా నివాస యోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం జరిగిందన్నారు. మృత్యుంజయకుంట వాసులకు చలమారెడ్డి పల్లె ఎస్ టి పి ప్లాంట్ గుట్టల నివాసానికి యోగ్యం కానీ స్థలంలో ఎవరు ఇళ్లులు నిర్మించుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి,సుబ్బరాయుడు, చైతన్య, వెంకటమ్మ, వరలక్ష్మి, తులసమ్మ, ప్రమీల, సునీత,బీబీ, లక్ష్మీదేవి, వెంకటరమణ, రాఖీ, పెంచలమ్మ మల్లీశ్వరి, పెంచలమ్మ, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కపిలేశ్వరాలయంలో శాస్త్రోక్తంగా రుద్రయాగం

తిరుపతి, నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక) : తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి వారి ఆలయంలో శ్రీ కపిలేశ్వరస్వామి వారి హెూమం (రుద్రయాగం) మంగళ వారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. నెల రోజుల పాటు జరుగుతున్న హెూమ మహెూత్సవాల్లో భాగంగా నవంబరు 29వ తేదీ వరకు 11 రోజుల పాటు ఈ హెూమం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం పూజ, రుద్రజపం, హెూమం, లఘు పూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం పూజ, జపం, హెూమం, రుద్రత్రిశతి, బిల్వార్చన, నివేదన, విశేషదీపారాధన, హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గుండె జబ్బులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రభుత్వ వైద్య సేవలతో పాటు ఉచిత వైద్య శిబిరాలు కూడా అవసరం

ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్

ధర్మవరం నవంబర్ 19 (అంధ్రపత్రిక): ప్రస్తుత సమాజంలో గుండె జబ్బులు ఎక్కువగా వస్తున్నాయని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ధర్మ వరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. 25వ వార్డ్ ఇంచార్జ్ భీమినేని ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో తన అవ్వ భీమినేని నారమ్మ జ్ఞాపకార్థం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎర్రగుంట సర్కిల్ వద్ద ఉన్న శిశు సంక్షేమ కార్యాలయంలో కిమ్స్ సవేరా సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని పరిటాల శ్రీరామ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజల కు ఉచితంగా గుండె పరీక్షలుచేయడంతో పాటు మందులు కూడా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలోమనిషి జీవితం యాంత్రికంగా మారుతోందని, మానసిక ఒత్తిడి కూడా బాగా పెరిగిందన్నారు. అందుకేగుండె నొప్పితో మరణాలు కూడా సంభవి స్తున్నాయని అన్నారు. గుండె జబ్బులను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్య సేవలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, ప్రముఖుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులతో పాటు టిడిపి నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లేపాక్షి దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సహకరిస్తాం

హిందూపురం, నవంబర్ 19 (అంధ్రపత్రిక): లేపాక్షి పంచాయతీ కార్యాలయ ఆవరణంలో నిర్మిస్తున్న నూతన దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కంచి సముద్రం ఈ. సదా శివరెడ్డి తన వంతు విరాళంగా రూ. 25 వేల రూపాయల నగదును కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆయనకు కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్ రాంప్రసాద్ ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గోవర్ధన్ బాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రీన్ అంబాసిడర్లకు ఘనంగా సన్మానం

అట్లూరు నవంబర్ 19 (అంధ్రపత్రిక): మండల పరిధిలోని అట్లూరు సచివాలయం నందు వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లుకు ఎంపీ డీవో భాస్కర్ బాబు, మరియు అట్లూరు సర్పంచి ఎల్లమ్మ ఆధ్వర్యం లో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని గ్రీన్ అంబాసిడర్ల సేవలు అమోఘ మని వెలకట్టలేవని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రీన్ అంబాసిడర్లకు బియ్యం ప్యాకెట్ తో పాటు కొన్ని నిత్యవసర సరుకులతో పాటు చేత్త సేకరణ పనిముట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో యూపీఆర్ డి శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఆనందరావు, సుబ్బరాయుడు మరియు సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి

హిందూపురం, నవంబర్ 19 (అంధ్రపత్రిక): శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు యం.యచ్ ఇనాయతుల్లా ఆధ్వర్యంలో హిందూపురం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజక వర్గం కో ఆర్డినేటర్ యం.ఇ.కిఫాయాతుల్లా సారథ్యంలో మంగళవారం భారత దేశ మాజీ ప్రధానమంత్రి , భారత రత్న, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని నివాళులు అర్పించారు.

ఆనంతరం స్థానిక పట్టణంలోని పెనుకొండ రోడ్డులో ఉన్న ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా యం.యచ్. ఇనాయతుల్లా మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన భారత దేశం మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ అని గుర్తు చేశారు. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, అనేక విప్లవాత్మక ప్రాజెక్టులు, సాహసోపేతమైన నిర్ణయాల ద్వారా దేశ సర్వతో ముఖాభివృద్ధికి దోహద పడిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ అభిమానులు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు గ్రంథాలయాలకు వెళ్ళడం అలవాటు చేసుకోవాలి

అట్లూరు నవంబర్ 19 (అంధ్రపత్రిక): పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రతి ఒక్కరూ గ్రంధాల యాలకు వెళ్లి అక్కడ ఉన్న పలురకాల వార్తా పత్రికలతో పాటు అన్ని రకాల పుస్తకాలు చదివి విజ్ఞా నాన్ని సంపాదించుకోవాలని మంగళ వారం 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ముగిసినట్లు గ్రంథాల అధికారి సుధాకర్ పేర్కొన్నా రు. మహిళా దినోత్సవం సందర్భ ంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందీ పండిట్ చంద్రకళ మరియు శ్రీవిద్య హై స్కూల్ ఉపాధ్యాయురాలు కుమారి మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ మరియు చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అభివృద్ధి అధికారి భాస్కర్ బాబు, ఈవోపీఆర్డి శివ ప్రసాద్ పంచాయతీ కార్యదర్శి ఆనంద రావు, జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు వెంకటేష్ మరియు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కన్సోలేషన్ బహుమతి ఇవ్వడమైనది. అధికారులను శాలువాలతో సత్కరించడమైనది. విద్యార్థులకు బిస్కెట్స్, మంచినీరు అందించడమైనది.

సైబర్ నేరగాళ్ళ భారిన పడకండి : జిల్లా ఎస్పీ

సైబర్ నేరాల పై అవగాహన

ఎమ్మిగనూరు, నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక) : మోస పూరితంగా కన్నేసి వివిధ రకాల వాటిని సులభంగా రుణాలు ఇస్తామంటూ మెసేజ్ లు డిజిటల్ వీడియో కాల్స్. డిజిటల్ కొరియా. పోన్ ట్యాపింగ్ ద్వారా వంచనకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ళ బారున పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ప్రజలకు సూచించారు. మంగళవారం పట్టణ పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ వి. శ్రీనివాసులు. రూరల్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ విక్రమ్ సింహా. గోనెగండ్ల సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ గంగాధర్ ఆధ్వర్యంలో ఓం శాంతి సర్కిల్ నందు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ నేతృత్వంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా ఓం శాంతి సర్కిల్ మీదుగా విద్యార్థులు తో బారిగా సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సోమప్ప సర్కిల్ నందు సైబర్ నేరాల పై అవగాహన సదస్సు కార్యక్రమం భాగంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ళ ఎక్కువ మంది వున్నారు. ఒక్క రోజులో కోట్లు రూపాయలు దండుకొన్న సంగతి తెలిసిందే. ఆంధ్ర ప్రదేశ్ లో నే సుమారుగా ఒక్కరోజు 3 కోట్ల రూపాయలు ప్రజలు పోగొట్టు కున్నారు. కాబట్టి ఎవరైనా ఫోన్ చేసి మోస పూరితంగా మాటలు నమ్మి మోస పోవద్దు అని సలహాలు సూచనలు చేశారు. ఆడవాళ్లు గా పోన్ లో మాట్లడి మీ కుటుంబ సభ్యులు పంపిస్తామని బెదిరింపులు కాల్స్ వచ్చిన వాటికి లొంగి డబ్బులు ఇవ్వద్దన్నారు. డిజిటల్ కొరియర్ నిషేధించిన మత్తు పదార్థాలు డ్రగ్స్. బాంబులు మీ పేరు మీదగా వచ్చాయని విచారణ చేస్తామని హెచ్చరికలు మీరు డబ్బులు ఇస్తే మీ కొరియర్ కాదని విచారణ చేస్తామని సైబర్ నేరగాళ్ళ బెదిరింపులు చేయడం జరుగుతుంది. డిజిటల్ కాల్స్ నమ్మ మోస పోవద్దన్నారు. మీరు ఇచ్చిన డబ్బులకు రెండింతలు ఇస్తామని ఫోన్ వస్తే వెంటనే 1930 నెంబరు పోన్ చేయండి మీ డబ్బులు తిరిగి పొందండి. ప్రజలు అప్రమత్తంగా వుండి ఎవరికి ఓటిపి. డిజిటల్ కొరియర్ బారున పడకండి. డిజిటల్ అరెస్టులు ప్రపంచంలో ఎక్కడ లేదు.డిజిటల్ అరెస్టులు పోలీసులు చేయ్యరు. డిజిటల్ అరెస్టులు నమ్మకండి నాల్గుఐదు రకాల సైబర్ నేరగాళ్ళ బారున పడకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇటివల కాలంలో మొబైల్ ఫోన్ వాడకం పెరిగి

పోతుండటం ప్రజల అవసరాలను అసరగా చేసుకొని నేరుగా ఖాతాల్లో తామిచ్చే రుణాలు జమ చేస్తిమని నమ్మబలికిచ్చి తమ యాప్ లో ఫోటోలు. ఆధార్ కార్డు. పాన్ కార్డు తదితర వివరాలను తెలియజేస్తే చాలని చెప్పి మేసేజ్ లు ఫోన్లో మాట్లాడే అపరచితులు చెప్పి మోసాలకు పాల్పడుతారన్నారు. ఇలాంటి బ్లాక్ మెయిల్ లొంగిపోయి బాధితులు కొద్ది కొద్దిగా పెద్ద మొత్తం లో డబ్బులు పోగొట్టు కోవడమో కొన్ని సందర్భాల్లో పరువు ఎక్కడ పోతుదేమోనన్న భయంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఉదంతాలు సైతం చోటుచేసుకొంటున్నాయన్నారు. మీకు తెలియని వారు రుణాలిస్తామన్న మాయ మాటలు నమ్మి మోస పోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై డాక్టర్ నాయక్. రూరల్ ఎస్సై శ్రీనివాసులు .టౌన్. రూరల్ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు. పోలీసులు పాల్గొన్నారు.

వడ్డేర్లను ఎస్టీ జాబితాలో చేర్చేలా ప్రత్యేక చర్యలు తీసుకోండి

అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

వడ్డే ఓబన్న జయంతి వేడుకలు రాష్ట్ర పండుగగా గుర్తించండి

క్వారీలో పనిచేసే వడ్డేర్లకే 25 శాతం క్వారీలు కేటాయించండి

పుట్టపర్తి, నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక): రాష్ట్రంలో ఉన్న లక్షలాది జనాభా కలిగిన వడ్డెర్ల ప్రధాన సమస్య ఎస్టి జాబితాలోకి చేర్చాలని కొన్ని ఏళ్లుగా కోరుతున్న ప్రధాన సమస్య అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రస్తావించారు.శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో వడ్డెర్ల ప్రధాన సమస్యలపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.2014లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వడ్డెర్లలను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని అప్పట్లో సత్యపాల్ కమిటీ వేసి వారిని ఎస్టీ జాబితాలోకి చేర్చే విధంగా అప్పటి అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు.అయితే ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వడ్డేర్ల చిరకాల స్వప్నం అయిన ఎస్టీ జాబితాను పూర్తిగా పక్కన పెట్టిందని తెలిపారు.అప్పటి టిడిపి ప్రభుత్వం అసెంబ్లీ ద్వారా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపిన వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చేలా వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఆమోదం పొందేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి వారికి న్యాయం చేయాలని సభ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు.స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర హక్కుల కోసం పోరాడిన వీరుడు వడ్డే ఓబన్న గారి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రభుత్వం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.వడ్డెర్ల హక్కుల కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధుడు ఆరాధ్య దైవంగా కొలిచే వడ్డే ఓబన్న జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తించి ప్రభుత్వం నిర్వహిస్తే వడ్డెర జాతి జీవితాంతం కూటమి ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి

చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు,ప్రధాని నరేంద్ర మోడీ గారిని గుర్తు పెట్టుకుంటారని పేర్కొన్నారు.ఇప్పటికే ప్రభుత్వం వాల్మీకుల దైవం వాల్మీకి మహర్షి జయంతిని,కురబలకు కనకదాస జయంతిని రాష్ట్ర పండుగలా నిర్వహించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు.అలాగే వడ్డెర్ల దైవంగా భావించే వడ్డే ఓబన్న జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించే విధంగా చూడాలని సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.టిడిపి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు క్వారీలో పనిచేసే వడ్డేర్లకు రాష్ట్రంలో ఉన్న క్వారీల్లో 25 శాతం క్వారీలను ఈ వర్గానికి కేటాయించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.అదేవిధంగా ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా వెనుకబడిన వడ్డెర కులస్తులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు వడ్డెర కార్పొరేషన్ కు అధిక నిధులు కేటాయించి వర్గాలను ఆర్థికంగా ఆదుకోవాలని సభ ద్వారా ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

విస్తృతంగా టీడీపీ సభ్యత్వ నమోదు

హిందూపురం, నవంబర్ 19 (అంధ్రపత్రిక): తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువం టి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మంగళ వారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మోతుకపల్లిలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ నాయ కులు చంద్రమోహన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సం దర్భంగా పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన వివరించారు. సాధారణ సభ్యత్వం తీసుకున్నవారు ప్రమాదంలో వికలాంగులైన, ప్రమాదంలో మృతి చెందిన, సాధారణంగా మృతి చెందిన ఆ కుటుంబానికి టిడిపి అండగా నిలిచి ఆర్థికం గా సహాయ సహకారాలు అందించడం జరుగుతుంద న్నారు. ఇందులో ప్రధానంగా సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5 లక్షలు, సాధారణంగా మృతి చెందితే రూ. 2లక్షల రూపాయలు బాధిత కుటుంబానికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డైరెక్టర్

బద్వేలు నవంబర్ 19 (అంధ్రపత్రిక): బద్వేలు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎన్నికైన పరిటాల వెంకటసుబ్బయ్య విజయవాడలో రాష్ట్ర ఆర్యవైశ్య చైర్మన్ దుండి రాజేష్ ను సోమవారం మర్యాదపూర్వ కంగా కలవడం జరిగిందని పరిటాల వెంకటసుబ్బయ్య తెలిపారు. డైరెక్టర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్మి అనేక సంవత్సరాలు నుండి పార్టీ కోసం పనిచేసిన సామాన్యమైన కార్య కర్తనైన నాకు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర యువ నాయకుడు మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్యవైశ్య చైర్మన్ రాజేష్ గార్లు నాపై నమ్మకంతో రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ గా పదవి కట్ట పెట్టినందుకు వారికి ఎల్లవేళలా కృతజ్ఞత కలిగి ఉంటానని పార్టీ ఆదేశాల మేరకు పనిచేస్తానన్నారు. అలాగే ఆర్యవైశ్య పేదలను గుర్తించి ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమ పథకాలను వారికి అందే విధంగా కృషి చేస్తానన్నారు.

బహు ముఖ ప్రజ్ఞాశాలి పులికంటి కృష్ణారెడ్డి

ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి

కడప నవంబర్ 19 (అంధ్రపత్రిక): రాయలసీమ చిన్నోన్ని రాళ్లమధ్య బతికే వాన్ని అంటూ చిత్తూరు నుండి శ్రీకాకు ళం వరకు వేల సభా వేదికల్లో గొంతెత్తి పాడి అందరి మన్ననలు అందుకున్న ప్రజ్ఞాశాలి పులికంటి కృష్ణారెడ్డి అని వైయ స్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. కడప స్థానిక రాజీవ్ కల్చరల్ క్లబ్ లో వైయస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో పులికంటి కృష్ణారెడ్డి 17వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ నటుడిగా, రచయితగా,కవిగా, నాటక కర్తగా,బుర్రకథ గాయకుడిగా పులి కంటి బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించారని ఆయన రచనలపై పరిశోధనలు చేసి నలుగురు పీహెచ్డీ డిగ్రీ, ముగ్గురు ఎంఫిల్ డిగ్రీ పొందారని తెలిపారు 2005లో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆయనను గౌరవ డాక్టరేట్ తో సత్కరించిందని అన్నారు. మధురకవి డాక్టర్ వెల్లాల వెంకటేశ్వరాచారి ప్రసంగిస్తూ పులికంటి క్రిష్ణారెడ్డి 200 పైగా కథలు, ఐదు దృశ్య నాటికలు,ఆరు శ్రవ్య నాటికలు,10 బుర్రకథలు,60లలిత గేయాలు రచించారన్నారు. జీవకళ సత్యనారాయణ మాట్లా డుతూ కృష్ణారెడ్డి రాయలసీమ వెతల నేపథ్యం తో సీమ యాసతో జీవం ఉట్టిపడే పదాలతో అద్భు తమైన కథలు రాశారన్నారు. కవి రామాంజనేయులు మాట్లాడుతూ ఆయన రాసిన గూడు కోసం గువ్వలు, పులికంటి కథలు,పులి కంటి దళిత కథలు, పులి కంటి కథా వాహిని పేర్లతో పలు సంపుటాలుగా వెలుగులోకి వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత హిందీ అధ్యాపకులు, పరిశోధకులు కల్లూరు బాల ఎల్లారెడ్డి, రచయిత జ్యోతి జార్జ్ కళాకారులు మందల మురళి, బ్యాంకు గంగయ్య,బాల ఓబయ్య, పట్నం సుబ్బరాయు డు,శివరాంతదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఐ రాజీలేని పోరాటాలు

సమసమాజ నిర్మాణం కోసం రాజిలేని పోరాటం చేస్తున్న సిపిఐ.

బద్వేలు నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ సమ సమాజం స్థాపన కోసం రాజీలేని పోరాటాలు భారత కమ్యూనిస్టు పార్టీ నిర్వహిస్తుందని, ప్రతి ఒక్కరికి కూడు గుడ్డ నీడ కోసం పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ లో సభ్యత్వాలు తీసుకొని పోరాటాలకు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. మంగళవారం నాడు స్థానిక రూల్ మండల కార్యాలయంలో మండల కార్యదర్శి నాగదాసరి ఇమ్మానియేల్ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది.ఈ సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ దేశంలో సోషలిజం నిర్మించడం కోసమే రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న కమ్యూనిస్టు పార్టీని ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నాడు. 1925 నుండి ఇప్పటివరకు ప్రజా పోరా టాలలో ప్రజల హక్కుల కొరకు ఆర్థిక అసమానతలు రూపు మామిటకు ఎంతో కృషి చేసిన ఘన మైన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి ఉందని ఆయన ఉద్ఘాడించాడు.రాబోయే కాలం లో కూడా ప్రజా సమస్యల కోసం అనునిత్యం పోరాటాలు నిర్వహించుటకు అందరూ సన్నద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు వడ్డమాను వీరశేఖర్ జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ, ఏఐవైఎఫ్ ఏరియా నాయకులు బండి అనిల్, రూరల్ మండలం అసిస్టెంట్ సెక్రటరీ ఆనందరావు,కమిటీ సభ్యులు విజయ కుమారి సుధాకర్ సుబ్బారెడ్డి ఓబయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకోండి ఎంపీడీవో

యర్రగుంట్ల నవంబర్ 19(ఆంధ్రపత్రిక): మం డలంలోని చిలమకూరు గ్రామంలో సచివాలయం1 నందు ఏర్పాటుచేసిన ఆధార్ క్యాంపు మంగళవారం ఎంపీడీవో రమణయ్య సందర్శించారు.అనంతరం ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ బుధవారం వరకు చిలమకూరులో నిర్వహించ బడునని,29వ తేదీ వరకు వివిధ గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేయడం జరుగు తుందని అందులో భాగంగా కొత్తగా ఆధార్ నమోదు, ఆధార్ కార్డులో తప్పులు సరి చేసుకోవడం వంటి ఇవే కాకుండా, ఆధార్ తో మొబైల్ నెంబర్ లింక్, చిరునామా మార్పులు చేర్పులతోపాటు, ఆధార్ అప్డేట్ మొదలగు ఆధార్ సర్వీసులు కొరకు క్యాంపు నిర్వహించామని ఈ క్యాంపు 19వ తేది నుండి 29వ తేదీ వరకు దాదాపు 10 రోజులపాటు నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు.ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరచుకోవాలని కోరారు.

22న అయ్యప్పస్వామి గీతం ఆవిష్కరణ

తహశీల్దార్ రామనాథరెడ్డికి ఆహ్వానం

అమడగూరు, నవంబర్,19 (ఆంధ్రపత్రిక): అయ్యప్పస్వామి గీతం ఆవిష్కరణకు తహశీల్దార్ రామ నాథరెడ్డికి పత్రికతో పంచ్చార్ల ఆంజనేయులు,అరుణజ్యోతి ఆహ్వానం అందించారు.ఓడిచెరువు మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై వెలసిన శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి వారి దేవస్థానంలో ఈనెల 22వ తేది తమిళనాడుకు చెందిన స్వామి భక్తుడు లవ్లీ లక్ష్మణ్ రచించి స్వయంగా తొలిసారిగా ఆలపించిన తెలుగు పాట ఆవిష్కరణ సందర్భంగా మంగళవారం తహశీల్దార్ రామనాథరెడ్డిని గౌరవ పూర్వకంగా కలిసి ఆహ్వానం పత్రిక అందజేశామని ఓడిచెరువు శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్పస్వామి వారి ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు తెలిపారు.తమిళనాడు రాష్ట్రానికి చెందిన లవ్లీ లక్ష్మణ్ గత రెండేళ్ల క్రితం ఓడిచెరువు ఎం.కొతపల్లి బండపై వెలసిన శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి వారి దేవస్థానంలో మాలధారణ దీక్ష చేసి శబరిమల అయ్యప్పస్వామి దర్శనం అనంతరం కొద్దిరోజులకే తమిళ పరిశ్రమలో రచయితగా అవకాశం వచ్చిందని,స్వామివారిపై భక్తిశ్రద్ధలతో తమిళంలో రచించిన "ఓడిచెరువు అడవిలో అందగాడు" అనువాదాన్ని తెలుగులో తొలిసారిగా పాడిన పాట ఈనెల 22వతేది స్వామివారి సన్నిధిలో ప్రారంభించ నున్నట్లు పేర్కొంటూ తహశీల్దార్ రామనాథరెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానం పలికుతూ పత్రిక అందజే శారని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నిర్వాహకురాలు అరుణజ్యోతి, అయ్యప్పస్వామి సేవకులు బ్యాంక్ శీను,మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే పనులు ప్రారంభించండి

శాసన సభ దృష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి నవంబర్ 19 (అంధ్రపత్రిక): గత ఐదేళ్లుగా రాప్తాడు నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ దృష్టికి తీసుకొచ్చారు. మంగళవారం ఆమె అసెంబ్లీలో పేరూరు ప్రాజెక్టుతో పాటు పీఏబీఆర్ పరిధిలోని రైతులు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. పెన్నా నదిపై సుమారు 66 ఏళ్ల క్రితం పేరూరు ప్రాజెక్టు నిర్మించారని.. ఆ రోజుల్లోనే 1.08 టీఎంసీల కెపాసిటీతో, ఒకకోటి 69 లక్షల రూపాయలు వెచ్చించి రిజర్వాయర్ నిర్మించారని గుర్తు చేశారు. అయితే రిజర్వాయర్ నిర్మించి 66 ఏళ్ళు పూర్తయినా.. ఇప్పటివరకు కనీసం 16 సార్లు కూడా పూర్తిస్థాయి లో నీరు రాలేదన్నారు. 2012 సంవత్సరంలో అప్పటి ప్రతిపక్ష నేత హెూదాలో చంద్రబాబు పాదయాత్ర చేస్తున్న సమయంలో పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా జలాలు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. 2012లో ఇచ్చిన హామీ ప్రకారం 804 కోట్ల రూపాయలతో హంద్రీ నీవా నుంచి పేరూరు ప్రాజెక్టుకు

నీరు అందించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. ఇందుకోసం 54 కిలోమీటర్ల మేర కాలువ, నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్లు, సోమరవాండ్లపల్లి, పుట్ట కనుమ రిజర్వాయర్లు నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. ఇందుకోసం 2000 ఎకరాలు భూమి కూడా సేకరించేందుకు చర్యలు చేపట్టా రన్నారు. రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వెయ్యి ఎకరాలు ఇచ్చారన్నారు. అయితే ఇందులో కేవలం 95 ఎకరాలకు మాత్రం కేవలం ఐదు కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించారన్నారు. కానీ ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేతకానితనం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ప్రతిపాదించిన ప్రాజెక్టులు నిర్మించకుండా కొత్త డిజైన్లు తీసుకొచ్చారన్నారు. కనీసం ఒక్క ఎకరా కూడా భూమి సేకరించలేదని విమర్శలు చేశారు.

విద్యార్థులకు చట్టాలు పలు విషయాలపై

అవగాహన కల్పించిన సీఐ నరేంద్ర రెడ్డి

అమడగూరు, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న దాడులు నూతన చట్టాలపై నల్లమాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేంద్ర రెడ్డి విద్యార్థులకు అవగహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరేంద్ర రెడ్డి మాట్లాడుతూ...చిన్న వయసు నుండే విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,ప్రస్తుత సమాజంలో ఉన్నతమైన చదువుతోనే ఉన్నతమైన విలువలు ఉంటాయని ప్రస్తుత సమాజంలో యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చదువుపై శ్రద్ధ ఉంచాలని,మీ తల్లి తండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలెబట్టాలని అన్నారు.ప్రస్తుత సమాజంలో 13 సంవత్సరాలు దాటిన తరువాత పిల్లల్లో ఆలోచనా విధానం మారుతొందని ప్రేమ దోమ లాంటివి మానుకొని,మీ ఏకాగ్రత చదుపై ఉంచాలని, చదువుకునే అవకాశం మళ్ళీ మళ్ళీ ఉండదని,ఆ అవకాశం ఉన్నపుడే ఉపయోగించుకోవాలని,మీ చుట్టూ జరుగుతున్న పరిస్థితులపై అవగహన కలిగి ఉండాలని సీఐ తెలియజేశారు.బాగా చదువుకొని ఉన్నతమైన స్థాయికి చేరాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ నరేంద్ర రెడ్డి తోపాటు మండల యస్ఐ వెంకటనారాయణ,కళాశాల అధ్యాపకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి ప్రాంత ప్రజల చిరకాల కోరిక...

95 చెరువులకు నీళ్లు ఇవ్వడమే

అసెంబ్లీలో గట్టిగా ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): శ్రీ సత్యసాయి జిల్లాలో అత్యంత వెనుకబడిన పుట్టపర్తి నియోజకవర్గంలోని 195 చెరువులకు నీళ్లు ఇవ్వడమే ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. అమరావతిలోని శాసనసభలో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గంలోని 195 చెరువులకు రాయలసీమ కరువు నివారణ ఎత్తిపోతల పథకం ద్వారా త్వరగా పనులు చేపట్టే విధంగా ప్రభుత్వం ప్రత్యేకంగా తగిన నిధులు మంజూరు చేసి ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని విన్నవించారు. ఇది అమలు చేస్తే ఈ కూటమి ప్రభుత్వాన్ని,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఈ ప్రాంత ప్రజలు చిరకాలం గుర్తు పెట్టుకుంటారని పేర్కొన్నారు. ముఖ్యంగా దక్షిణ భారతదేశంలోనే సత్యసాయి జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతమని, ఈ 33 ఏళ్ల చరిత్రలో సుమారు 19 సార్లు ఈ ప్రాంతంలో కరువు వచ్చిందని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయని ఎమ్మెల్యే సభలో వివరాలు వెల్లడించారు.

చంద్రపల్లె ప్రమాద సంఘటనపై విచారణ జరిపించాలి

సిపిఐ నాయకుల డిమాండ్

డోన్, నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక): ప్యాపిలి మండలం చంద్రపల్లె గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న గనుల్లో జరిగిన ప్రమాద సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ జిల్లా కార్య దర్శి రంగనాయుడు, సిపిఐ జిల్లా వర్గ సభ్యులు సుంకయ్య డిమాండ్ చేశారు. ప్యాపిలిమండలంలోని చంద్రపల్లె గ్రామ సమీపంలో ఉన్న గనిలో పని చేస్తున్న హనుమేనాపురం గ్రామానికి చెందిన శివుడు (52) గనిలో అక్రమ బ్లాస్టింగ్ వల్ల బండరాయి పడి కూలి మృతి చెందాడు. డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతదేహాన్ని సీపీఐ నాయకులు పరామర్శించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య రామకృష్ణ, మోట రాముడు,ప్యాపిలి మండల సిపిఐ కార్యదర్శి పి. వెంకటేష్, డోన్ మండల కార్యదర్శి. నారాయణలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్యాపిలి మండలం హనుమేనాపురం గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన శివుడు ఆయనకు ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారు. అయితే రోజు వలె పనికి పోతే పూట గడవని పరిస్థితిలో ఉన్న శివుడు కుటుంబ యజమాని మరణం చెందడం బాధకరం విషయం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనా చంద్ర పల్లె లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న అక్రమ క్వారీలపై చెరువు చేపట్టాలని, గనిలో జరిగిన సంఘటనపై విచారణ జరిపించాలని సిపిఐ నాయకులు రంగనాయుడు సుంకయ్యలు డిమాండ్ చేశారు.

రామకుప్పం అంగన్వాడి టీచర్ నిర్లక్ష్యంతో గాయాలపాలైన పిల్లలు

రామకుప్పం నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక): రామకుప్పం మండలం పరిధిలోని కంచనబల్ల పంచా యితీ పచ్చారు మాకనపల్లె అంగన్వాడి టీచర్ నిర్లక్ష్యం కారణంగా ఒక పిల్లోడు గాయాల పాలయ్యాడు వివరాల మేరకు గ్రామంలో చదువుకుంటున్న పిల్లల పట్ల శాపం గా మారుతుంది కంటికి రెప్పలా కాపాడిసిన అంగన్వాడి టీచర్ నిర్లక్ష్యం వహిస్తూ దురుసుగా ప్రవర్తిస్తూ గాయాల పాలైన పిల్లాడి తండ్రి అడిగినందుకు చేతన అయితే ఏమి చేసుకుంటారో చేసుకో అంటూ దురుసుగా ప్రవర్తిస్తున్నారు దీనిపై ఎంపీడీవో ఎంఈఓ ఇలాంటివి జరగకుండా కాపాడాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుతున్నారు

వైష్ణవి దేవి ఆలయంలో వార్షికోత్సవ పూజలు

చౌడేపల్లి, నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక): మండలంలోని పంచాయతీ కేంద్రం స్వయంభు వైష్ణవి దేవి ఆలయంలో వార్షికోత్సవ పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకురాలు శ్రావణి, ఆధ్వర్యంలో ఉదయాన్నే ఆలయ ప్రాంగణంలోని వైష్ణవి దేవి, కాలభైరవుడు, ఆంజనేయ, స్వాములకు విశేష అభిషేకము, అలంకరణ నిర్వహించారు.అనంతరం మహిళా భక్తులచే సామూహిక సౌందర్యలహరి, లలితా సహస్రనామ, స్తోత్ర పారాయణం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు ఆలయ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి, అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

త్వరగతిన ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేయాలి

ఎమ్మిగనూరు. నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక) వంద రోజుల్లో త్వరగతిన ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్ పిడి చిరంజీవి పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి. హౌసింగ్ అదికారి చిరంజీవి ఆధ్వర్యంలో అమెనిటి సెక్రెటరీ లకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అలసత్వం చేయకుండా సంబందిత అధికారులు త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డి.ఈ. ఈ. ప్రసాద్ పాల్గొనడం జరిగింది.

డోన్ లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

డోన్, నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక): డోన్ పట్టణములో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో స్థానిక కార్యాలయములో భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గ సమన్వయ కర్త (ఇంచార్జి)డాక్టర్ గార్లపాటి మద్దులేటి స్వామి, డిసిసి ఉపాధ్యక్షులు యు.జనార్దన్లు మాట్లాడారు. భారతదేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరగాంధీ బడుగు బలహీన వర్గాల కు ఆశాజ్యోతి అని,ఇందిరమ్మ రాజ్యం లో భారత దేశంలో ప్రతి ఇల్లు సుఖ సంతోషాలతో ఉండాలని, శ్రీమతి ఇందిరాగాంధీ గారు లేకుంటే బంగ్లాదేశ్ అనే దేశమే ఉండేది కాదు అని,ఈ రోజు బంగ్లాదేశ్ ప్రజల కోసం, బంగ్లా దేశం విముక్తి కోసం ఇందిరమ్మ చేసిన ధైర్యసాహసాలు ఇక మరెవరూ చేయలేదని ఈ భూప్రపంచం మీద బంగ్లాదేశ్ అనే దేశం ఉన్నంతకాలం ఇందిరమ్మ వాళ్ళ గుండెల్లో బతికే ఉంటారు.అని వారు కొనియాడారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ,లీగల్ సెల్ న్యాయవాది పి. జీవన్ బాబు,డోన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే రాజశేఖర్, డోన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.శేఖర్ యాదవ్,పి హనుమాన్ ,తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం జగన్‌ను కలిసిన సోషల్ మీడియా కన్వీనర్ వెన్నా బ్రహ్మానంద రెడ్డి

పెద్ద దోర్నాల, నవంబర్ 19, (ఆంధ్రపత్రిక) : వైసిపి అధినేత జగన్ ని కలిసిన పెద్ద దోర్నాల మండల సోషల్ మీడియా కన్వీనర్ వెన్నా బ్రహ్మానంద రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ గారి ఆధ్వర్యంలో దోర్నాల మండలం సోషల్ మీడియా కన్వీనర్ వెన్నా బ్రహ్మానందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి,పుష్పగుచ్చం అందజేశారు. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని కల్పించిన యర్రగొండపాలెం వైసిపి ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు కృతజ్ఞలు తెలిపారు.

సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు చేయాలి

న్యాయ శాఖ మంత్రిని కోరిన ఎమ్మెల్యే బివి

ఎమ్మిగనూరు, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): పట్టణం లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలని న్యాయవాదులు లక్ష్మి నారాయణ రెడ్డి. ఎంకె. గురురాజ్ రావు. నర్సిరెడ్డి. రషిద్. రామకృష్ణ లు పేర్కొన్నారు. సోమవారం అమరావతి సచివాలయం నందు ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు సంఘం ప్రతినిధులు బృందం న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్‌కు వినతిపత్రం సమర్పిం చారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటు అవసరం, ఆవశ్యకతలపై న్యాయవాదుల సంఘం ప్రతినిధులు మంత్రికి వివరించారు.దివంగత టిడిపి నేత బివి మోహన్ రెడ్డి తో తనకు ఉన్న వ్యక్తిగత అనుబంధం ను మంత్రి ఫరూక్ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్రెడ్డి తో పంచుకున్నారు. ఉమ్మడి ఏపీలో తెలుగుదేశం ప్రభుత్వంలో బివి మోహన్ రెడ్డి తో కలిసి కీలకమైన మంత్రిత్వ శాఖలకు ప్రాతినిధ్యం వహించడం, ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎన్నో అభివృద్ధి పనులకు సంక్షేమ కార్యక్రమాలకు తామిద్దరం చేసిన కృషిని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుపై వీలైనంత త్వరగా కార్యాచరణ బద్ధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి కి , న్యాయవాదుల సంఘం ప్రతినిధులకు మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.

శ్రీ కపిలేశ్వరాలయంలో శాస్త్రోక్తంగా రుద్రయాగం

తిరుపతి నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీ కపిలేశ్వరస్వామివారి హెూమం (రుద్రయాగం) మంగళవారం శాస్త్రోక్తంగా ప్రారంభమైంది. నెల రోజుల పాటు జరుగుతున్న హెూమ మహెూత్స వాల్లో భాగంగా నవంబరు 29వ తేదీ వరకు 11 రోజుల పాటు ఈ హెూమం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం పూజ, రుద్రజపం, హెూమం, లఘు పూర్ణాహుతి, నివేదన, హారతి నిర్వహించారు. సాయంత్రం పూజ, జపం, హెూమం, రుద్రత్రిశతి, బిల్వార్చన, నివేదన, విశేషదీపారాధన, హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మంత్రి ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేందర్ రెడ్డి

మంత్రాలయం, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): మంగళగిరి మినిస్టర్ ఛాంబర్‌లో న్యాయశాఖ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎండి ఫరూక్ ని మంత్రాలయం నియోజకవర్గం ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి కలిసి మంత్రాలయం నియోజవర్గంలో ఉన్న నాలుగు మండలాల్లోనూ శాదిఖానాలు ఏర్పాటు చేయాలని, అలాగే కబ్జాకు గురైన వక్ఫ్ బోర్డుకు భూములకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ఇన్చార్జి లెటర్ ప్యాడ్ ద్వారా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మంత్రాల యం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నవ యువనాయకులు ఎన్. రాకేష్ రెడ్డి పాల్గొన్నారు..

అత్యున్నత స్థాయిలో మహిళలు

57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ఎమ్మిగనూరు. నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక) : అన్ని రంగాల్లో మహిళలు పురుషుల కంటే అత్యున్నత స్థాయిలో లో ఎదిగారని పాఠశాల ఉపాధ్యాయులు శారద. వెంకటేశ్వ రమ్మ లు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని గ్రంధాల యంలో 6వ రోజున 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్స వాలు నిర్వహించారు. అనంతరం గ్రంధాలయ ఇన్చార్జి హరికృష్ణ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. పాఠశాల ఉపాధ్యాయురా లుకు శాలువ కప్పి సన్మా నించారు. కార్యక్రమం స్థానిక గ్రంథాలయ ఈ కార్యక్రమానికి స్థానిక మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఉపాధ్యాయులు హాజరయ్యారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయరాలు మాట్లాడుతూ చట్టం అమలు గురించి మహిళ సాధికారత గురించి విద్యార్థినులకు తెలియజేశారు. మహిళలు అనుకుంటే సాధించలేనిదిఏమీ లేదన్నారు. మహిళలు యొక్క ప్రాముఖ్యత గురించి గొప్పతనం విద్యార్థినులకు తెలిపారు. తమ తల్లిదండ్రులను పేరును ఉన్నత స్థాయిలో నిలబెట్టాలని జీవితంలో ఉన్నత సాయికి చేరుకోవాలని కోరుకుంటున్నానన్నారు. ఈ ఈ కార్యక్రమంలో ఎం. విజయ లలిత పలువురు విద్యార్థినులు ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది.

పెద్ద గోపవరం గ్రామంలో పొలం పిలుస్తుంది రా కార్యక్రమం

బద్వేలు నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): మంగళవారం బద్వేలు వ్యవసాయ డివిజన్ పరిధిలోని గోపవరం మండలం పెద్ద గోపవరం గ్రామం లో పొలం పిలు స్తోంది కార్యక్రమము నిర్వహించడం జరిగింది.వరిలో ఆకుముడత పురుగు ఉధృత్తి తీవ్రంగా ఉండటాన్ని గమనించ డం జరిగింది.నివారణకు ఫ్లూబెండమై డ్ అనే పురుగు మందును లీటర్ నీటికి 0.25 మిల్లీ లీటర్లు కలిపి పిచికారి చేయాలి అని సూచించడం జరిగింది.తదుపరి సుడోమో నాస్ అనే బ్యాక్టీరియా తెగుళ్ల మందును పశువుల ఎరువులో కలిపి వాడే విధానాన్ని డెమో ద్వారా తెలియ జేయడం జరిగింది.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొని పర్యా వరణ హిత ప్రకృతి వ్యవసాయ విధానాలు అవలంబించాలి అని సూచించారు.తొడేటి ప్రత్యూష అనే మహిళా రైతు వరి పొలాన్ని సందర్శించడం పోటాష్ వాడకం ప్రాధాన్యత వివరించటం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఏ. విజయకుమార్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రశాంతి, పొదిలి లక్ష్మీదేవి గ్రామ సమాఖ్య సహాయకులు కుమారి రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.చంద్ర మోహన్ రెడ్డి, ఉద్యాన సహాయ అధికారి సంగీత, వ్యవసాయ సహాయకులు శ్రీ మన్నెం శిద్దారెడ్డి,రైతులు పాల్గొన్నారు.అనంతరం బద్వేలు మండలం వీరపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో సాగు చేసిన జొన్న పంటను పరిశీలించి అవసరమైన సస్య రక్షణ చర్యలు సూచించడం జొన్న పంటలో కత్తెర పురుగు విపరీతంగా ఆశించడం గమనించటం నివారణకు ఎమా మెక్టిన్ బెంజోయేట్ం నోవాలురాన్ ఏ2.5 మిల్లీ లీటర్లు వొక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజు తెలిపారు.

పోగొట్టుకున్న ల్యాప్ ట్యాప్‌ను బాధితునికి అందజేత

చెన్నేకొత్తపల్లి ఎస్.ఐ. సత్యనారాయణ

చెన్నేకొత్తపల్లి నవంబర్ 19(అంధ్రపత్రిక): మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన సూరజ్ మిశ్రా సాఫ్ట్ వేర్ కంపెనీలోపనిచేస్తున్న భూపాల్ కు చెందిన ఇంజినీర్ సురాజ్ మిశ్రా స్నేహి తుడికి ల్యాప్ ట్యాప్, ఆపిల్ మొబైల్ ఫోన్, లగేజ్ బ్యాగ్ ను మూడింటిని మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా లోని చెన్నేకొత్తపల్లి మండల ఎస్.ఐ సత్యనారా యణ అందించారు. ఎస్.ఐ సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ లు బీట్ వెళ్లిన సిబ్బంది.దారిలో గుర్తుతెలియని వ్యక్తికి చెందిన లగేజ్ బ్యాగ్ పడిపోయి యున్న వాటిని చూసి, తీసుకొని వచ్చి ఎస్.ఐ కు సమాచారం ను అందించి వాటిని, ఎస్.ఐ సమక్షంలో పరిశీలించారు.ఈ పరిశీలనలో మధ్యప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న భూపాల్ కి చెందిన సురాజ్ మిశ్రా సాఫ్ట్ వేర్ ఇంజినీర్ దిగా గుర్తించి, వారికి ఫోన్ చేసి వివరాలు తెలియ చేయగా వారి కంపెనీలో ఉద్యోగిగా పనిచేస్తున్న ఒక ఉద్యోగిని ఆకంపెనీ వారు హైదరాబాదు నుండి చెన్నేకొత్తపల్లి పోలీస్ స్టేషన్ వద్దకు మంగళవారం పంపించారు. ఆయన ఎస్.ఐ సత్యనారాయణ ను వివరాలు తెలియ చేశారు. వారియొక్క వివరాలను కనుకొని నిజముగా ఈయన ఆ కంపెనీలో ఉద్యోగస్తుడు అని నిర్ధారించుకొని, ఆయన పై వస్తువులను ఇచ్చి పంపించారు.ధీంతో ఆయన కంపెనీ తరపున ఎస్.ఐ సత్యనారాయణ కు అలాగె పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియ చేశారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

జెన్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాము

యర్రగుంట్ల నవంబర్19 (ఆంధ్రపత్రిక): ఈనెల 22న విజయవాడ విద్యుత్ సౌదాలో జరుగుతున్న హ్యూమన్ రిసోర్స్ (హెచ్ఆర్) కమిటీ సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని కాంటాక్ట్ కార్మికుల జెన్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారుబోయిన రాము మంగళవారం ఆర్ టి పి లోని ప్రాంతీయ కార్యాలయం ఒక ప్రకటనలో కోరారు. విద్యుత్ సంస్థలు థర్డ్ పార్టీ వ్యవస్థను రద్దుచేసి సంస్థలోని కాంట్రాక్ట్ కార్మికులను విలీనం చేసుకొని సంస్థ ద్వారా నేరుగా వేతనాలు ఇవ్వాలని, కార్మికులకు ఏప్రిల్ 2022 నుంచి రావలసిన పిఆర్సిలోని బకాయిలు చెల్లించే విధంగా మార్గదర్శకాలు విడుదల చేయాలని, విద్యుత్ యాజమా న్యానికి, ప్రభుత్వానికి ఏ ఐ టి యు సి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల జెన్కో విభాగ కార్యదర్శి రాము తెలిపారు.

గ్రంథాలయంలో ఘనంగా మహిళా దినోత్సవం

యర్రగుంట్ల నవంబర్19 (ఆంధ్రపత్రిక): యర్రగుంట్ల శాఖ గ్రంథాలయం నందు మంగళవారం మహిళా దినోత్సవం సందర్భం గా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల లు వేసి నివాళులర్పించి ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా బాల బాలికలకు పలు ఆటల పోటీలు నిర్వహించారు.ఈ కార్య క్రమంలో కోగటం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయు రాల ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ ఉమాదేవి పలు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆరుగురు గంజాయి ముఠా సభ్యులు అరెస్టు..

హిందూపురం, నవంబర్ 19 (ఆంధ్ర పత్రిక): జిల్లాలో గంజాయి పూర్తిగా నిర్మూలించే విధంగా చర్యలు చేపడతామని హిందూపురం డీఎస్పీ మహేశ్ హెచ్చరించారు. మంగళవారం లేపాక్షి పోలీస్ స్టేషన్‌లో కేసు వివరాలను హిందూపురం రూరల్ సర్కిల్, యూపిఎస్ సీఐ ,లేపాక్షి ఎస్సైతో కలిసి కేసు వివరాలు వెల్లడించారు. లేపాక్షి మండలం మల్లిరెడ్డిపల్లి గ్రామ శివార్లలో గల హెరిటేజ్ ఫుడ్స్ ముందు వైపున నిర్మానుష్య ప్రాంతములో గల చీమిజాలి చెట్ల వద్ద అక్రమంగా గంజాయి సరపరా, అమ్ముతున్నారని రాబడిన సమాచారం మేరకు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్న ఆదేశాల మేరకు డిఎస్పీ మహేష్ పర్యవేక్షణలో హిందూపురము రూరల్ సర్కిల్ , యూపిఎస్ సీఐలు జనార్ధన్, అంజినేయులు ఆధ్వర్యంలో లేపాక్షి ఎస్సై నరేంద్ర సిబ్బంది గంజాయి విక్రయిస్తున్న 6 గురు సభ్యులను(1800 గ్రాములు) కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. ఈ కేసు నేపథ్యంలో కీలకంగా వ్యవహరించిన డీఎస్పీ మహేష్ ను , సిఐ జనార్ధన్, ఆంజినేయులును, 1వ పట్టణ ఎస్ఐ శ్రీధర్,లేపాక్షి పోలీసు స్టేషన్ యస్.ఐ. నరేంద్ర, వారి సిబ్బందికి జిల్లా ఎస్పీ రత్న అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న రామకుప్పం డి ఆర్ ..బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు

రామకుప్పం నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): రామకుప్పం.అంతర్ కళాశాల మరియు పాఠశాల పోటీలు IV జోన్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కడప జిల్లా గండి క్షేత్రం లోనిర్వహించడం జరిగింది. ఇందులో రామకుప్పం డి ఆర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యార్థులు కాలేజ్ సీనియర్స్ విభాగం 20 మంది స్కూల్ జూనియర్స్ విభాగంలో 20 మంది పాల్గొనడం జరిగింది. ఇందులో కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలో పోటీ పడడం జరిగింది. ఇందులో రామకుప్పం డి.ఆర్.బి.ఆర్ అంబేద్కర్ విద్యార్థులు సీనియర్ విభాగంలో వాలీబాల్ విన్నర్స్, హ్యాండ్ బాల్ రన్నర్స్, చెస్ విన్నెర్స్ స్రవంత్ ప్రథమ స్థానం. 100 మీటర్ ద్వితీయ స్థానం జస్వంత్, షాట్ పుట్ త్రో ద్వితీయ స్థానం జ్ఞానేష్ కుమార్, డిస్కస్ త్రో ప్రథమ స్థానం భరత్ కుమార్ జావలిన్ త్రో ప్రథమ స్థానం జస్వంత్ గెలుపొందడం జరిగింది. జూనియర్ విభాగంలో వాలీబాల్ రన్నర్స్ ,హ్యాండ్ బాల్ రన్నర్స్, 100 మీటర్స్ తృతీయ స్థానం ఈ. హరికృష్ణ, 200 మీటర్స్ ద్వితీయ స్థానము ఈ. హరికృష్ణ, తృతీయ స్థానము కే.హరికృష్ణ,400 మీటర్స్ ద్వితీయ స్థానము ఈ.హరికృష్ణ,1500 మీటర్స్ ద్వితీయ స్థానం కే.హరికృష్ణ, షాట్ పుట్ త్రో ప్రథమ స్థానము ఎం .అజిత్ నాయక్, డిస్కస్ త్రో ప్రథమ స్థానము ఎం. అజిత్ నాయక్, ద్వితీయ స్థానము వి.దినేష్ కుమార్. గెలుపొందడం జరిగింది. జూనియర్ విభాగంలో ఓవరాల్ ఛాంపియన్షిప్ డిఆర్ .బిఆర్. అంబేద్కర్ గురుకులం రామకుప్పం చిత్తూరు జిల్లా,అధిక పాయింట్లతో కైవసం చేసుకోవడం జరిగింది. చిత్తూరు జిల్లా డిసిఐ పద్మజ మేడం గారు కళాశాల ప్రిన్సిపల్ రాజేంద్ర బాబు విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ మరియుజబీర్ లను ప్రశంసించడం జరిగింది. విద్యార్థులు జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలు తూర్పుగోదావరి పెదవేగిలో పాల్గొనడం జరుగుతుందిని పేర్కొన్నారు .

పోలవరం పునరావాసం ఏది.. ఉపాది ఏది..?

చట్టంలో వున్నా పునరావాస పథకాలు కాగితలకే పరిమితమా..?-యువత ఉపాదికి ఇన్ని ఏళ్లలో చేపట్టిన కార్యక్రమలు ఎన్ని..?-ప్రాజెక్టు కట్టడమే ప్రధానం గాని నిర్వాశితులు సంక్షేమం గురించి ఎవరికీ పట్టాదా..?

వి.ఆర్.పురం,నవంబర్ 19(ఆంధ్రపత్రిక): పోలవరం ముంపు మండలలో వేల కుటుంబాలు లక్షల మంది వ్యక్తి గతంగా ఉపాధి కోల్పోయి వుం టారు.. వున్నారు.. ఇప్పటికే కొన్ని వందల కుటుంబాలు గోదారి వరదల గోల పడలేక పూర్తి కానీ పునరావాస కేంద్రాలకు వెళ్ళేరు . ఇక్కడ గిరిజన కుటుంబాలకు వ్యవసాయ భూమి క్రింద భూములు ఇచ్చిన ఉపయోగం లేదు.. ఇప్పురు కి చెందిన వారికి ఇచ్చిన భూముల్లో వున్నా మోడు లు పూర్తి గా కొట్టి ఇచ్చిన నాదుడే లేడు.. ముంపు మండలాలైన చింతూరు. కూనవరం. వి.ఆర్ పురం. యటపాక.వేలేరుపాడు. కుకునూర్. దేవి పట్నం మండలాలో గిరిజనేతర నిర్వశితుల బ్రతుకులు మరి దుర్భరం.. ఇక్కడ సొంత భూమి లో వ్యవసాయం చేసికొని జీవనోపాది పొందుతున్న కొన్ని వేల కుటుంబాల జీవితాలు అక్కడ ప్రశ్నర్థకం.. వున్నా భూములను లక్ష పదిహేను వేల కే చాలా మంది దగ్గర తీసుకున్న ప్రభుత్వం.. అదృష్టవంతులు కొంతమంది కి ఎకరానికి పది లక్షలు పరిహారం ఇచ్చింది.. మరి వీరందరి కి పునరావాసం కల్పించిదా అంటే.. అది ఇంకా పురిటి నొప్పులు పడుతుంది. నిర్వశితుల పరిస్థితి ఎలా ఉందంటే పరిహారం ఇస్తే అది అదృష్టం గా భావించే పరిస్థితి కి వచ్చారు. ప్రాజెక్టు ను కడతానికి ఎన్నో ప్రణాళికలు చేసే ప్రభుత్వం నిర్వాసితుల పరిహారం పునరావాసం అక్కడ ఉపాధి విషయంలో చేసింది గుండుసున్నా..? ఒకే ప్రాంతకు వెళ్లి ఇన్ని వేలమంది బ్రతుకుతారు ఎలా ఆలోచించే నాయకుడు ఎవడైనా ఉన్నారా ఎంతసేపు ప్రాజెక్టుకు వేల కోట్లు కేటాయించి వాటాలు పంచుకోవడానికి చూడడానికి తప్పించి నిర్వాసితులు జీవితాల్లో వెలుగు నింపే నాయకుడు ఒక్కడు కూడా లేడు. గిరిజనలకు జంగారెడ్డిగూడెం పరిధిలోగల తాడువాయి పరిధిలో కొన్ని వేల కుటుంబాలకు నివాసానికి పథకాలు రచించారు మరి ఉపాధి పరిస్థితి ఏమిటి ఉన్న భూములు ప్రాజెక్టు కు తీసుకున్నారు మరి వ్యవసాయం చేసి రైతులు ఎలా బ్రతుకుతారు కూలీ చేసుకొని బ్రతకడానికి అక్కడ ఉన్న పరిశ్రమలు ఏమిటి..? ఎన్ని లక్షల ఎకరాల వ్యవసాయ భూములు అక్కడ ఉన్నాయి. అక్కడ ఇప్పటికే వున్నా వారికి ఉపాది లేక ఉసురూమంటున్నారు.. కొత్త గా వెళ్ళేవారికి బ్రతకాలి అంటే ఏమి చేసి బ్రతకాలి.. గత ప్రభుత్వం చేసింది లేదు. టీడీపీ ప్రభుత్వం ఏం చేస్తున్నాదో ఎవరికీ తెలియదు.. గతం లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా వున్నప్పుడు దేవుపట్నం మండలం లో కొన్ని గ్రామాలను ఎలా కాళీ చేపించరో అందరికి తెలుసు..? వారికి ఇప్పటికి ఇళ్ల నిర్మాణం లేదు.. ఆర్. అండ్. ఆర్. పరిహారం ఇవ్వ లేదు..? బాధ పెట్టెవాడు బలవంతుడయితే బలహీన బడుగు జీవులు బ్రతికేది ఎలా..? ఏ ప్రభుత్వ చరిత్ర చూసిన ఏమున్నాది గర్వకారణం.. నిర్వశి తుల చరిత్ర సమస్తం.. పరపీడన పరాయణత్వం..? ఇళ్ల నుంచి వెళ్లగొట్టి ఏళ్ళు గడుస్తుంది.. ఇంకా వారికి నివాసం కల్పిం చినది లేదు.. ఉపాధి అంటారా.. దాని గురించి మాట్లాడటం హాస్యాస్ప దమే అవుతుంది. ప్రజలు అధికారం ఇచ్చినప్పుడే ఏ పార్టీ ఐనా ప్రజలకు సహాయం చేయగలరు. పల్లెల్లో యువత చెడుమార్గాలు వైపు వెళ్ళాకుండా ప్రభుత్వ అధికారులు అవగాహనా కార్యక్రమాలు చేస్తున్నారు. ఇప్పటికే ముంపు గ్రామాలలో సరైన ఉపాది లేక యువత సతమతమవుతున్నారు. గతం లో కొందరికి ఇచ్చిన పరిహారం ఇక్కడే ఖర్చు చేసుకున్నారు. పరి హారం ఇచ్చిన వెంటనే ఇళ్ల నిర్మాణం చేసి వారిని అక్కడ కు తరలిస్తే ఇచ్చిన పరిహారం కు ప్రయోజనం ఉండేది. ఇప్పుడు అక్కడ కి వెళ్లి ఏ పనులు చేసుకొని బ్రతకాలి అని ఆందోళన చెందుతున్నారు. చాలా మంది కి ఇక్కడ నుండి వెళ్లడం అంటే భవిష్యత్తు ఎలా ఉంటుందో అని భయం తో ఇక్కడే ఉంటే బాగుంటుందని చర్చించు కుంటున్నారు. ఇలా ముంపు భాధితుల గురించి చర్చించుకుంటూ పోతే పునరావాసం గురించి పెద్ద గ్రంథమే వ్రాయవచ్చు..నిర్వశితుల ఉపాది గురించి ప్రత్యేకంగా పెద్దలు నాయకులు తగిన ఆలోచన లు చేయాలి.. ఉపాధి లేకపోతే యువత చేదు మార్గాల వైపు మళ్ళారా..? దీని గురించి ప్రత్యేకంగా చర్చిద్దాం..

అభయఆంజనేయస్వామికి 500 వారాలుగా పంచహారతులు

అచ్యుతాపురంలో భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకం గోపూజ

గోకవరం, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) : గోకవరం మండలం అచ్యుతాపురం గ్రామంలో అభయాంజనేయస్వామి వారికి 500 వారాలుగా పంచహారతులు పూజలు నిర్వహిస్తున్నారు. ప్రతి మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పంచహారతులు నిర్వహిస్తూ వచ్చారు. ఈవారంతో 500 వారాలు పూర్తి అవ్వడంతో అర్చక స్వాములు నేతి అమ్మన్నశాస్త్రి, ఫణికుమార్ల మంత్రోచ్ఛరణతో స్వామివారికి ఉదయం నుండి సిందూర పూజ, ఆకు పూజ, రుద్రాభిషేకం నిర్వహించి, రాత్రి జుత్తుక లక్ష్మీనారాయణ సత్యరాజేశ్వరి దంపతులు గోపూజ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా బుధవారం స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తారు. ఈకార్యక్రమంలో సేవ కమిటీ సోడసాని వెంకటేష్, జుత్తుక నాగు, గద్దం హరిప్రసాద్, కొత్తపల్లి ప్రసాద్ తదితరులు ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పెద్దలు కొత్తపల్లి సత్యనారాయణ, జాజుల రామకృష్ణ, అయినాల చినబాబు, బొద్దపు చంద్రరావు, నల్లల నాగేశ్వరరావు, పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రామసేన అధ్యక్షులు కంబాలతో బీజేపీ బలోపేతం

కాకినాడ జిల్లా అధ్యక్షులు చెరుకూరి రామ్ కుమార్ బీజేపీ క్రియాశీలక సభ్యత్వ నమోదు పత్రం అందజేత

గోకవరం, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) : త్వరలోనే భారతీయ జనతా పార్టీలో చేరనున్న విశ్వహిందు ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావుతో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, బీజేపీ కాకినాడ జిల్లా పార్లమెంటు అధ్యక్షులు చెరుకూరి రామ్ కుమార్ అన్నారు. మంగళవారం అయన సీఎండీ కేఎస్ పీపీ లే అవుట్ లోని కంబాల శ్రీనివాసరావు కార్యాలయానికి విచ్చేసి ఆయనను కలిసి, క్రియాశీలక సభ్యత్వ నమోదు పత్రాన్ని అందజేసారు. ఆయనను కంబాల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు పూలమాలతో సత్కరించారు. ఈసందర్భంగా చెరుకూరి రామ్ కుమార్ మాట్లాడుతూ, కంబాల శ్రీనివాసరావు చేస్తున్న ఆధ్యాత్మిక, ధార్మిక సేవా కార్యక్రమాలను కొనియాడారు. అయన సేవలను మెచ్చి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందన్నారు. అయన భారీ జన సమూహంతో పార్టీలో చేరడానికి, సిద్ధమయ్యారని, కానీ ఎమ్మెల్సీ కోడ్ కారణంగా చేరిక వాయిదా పడిందన్నారు. త్వరలోనే పార్టీలో చేరతారని, ఆయన రాకతో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. కంబాల శ్రీనివాసరావు ఒకరే సుమారు 30 వేలు సభ్యత్వాలు చేసి నియోజకవర్గానికి, జిల్లాకు మంచి పేరు తీసుకు వచ్చారని, రాష్ట్రంలోనే మంచి గుర్తింపు లభించిందని, ఈసందర్భంగా ఆయనను అభినందించారు. ఇటువంటి మంచి నాయకులు బీజేపీ పార్టీకి ఎంతో అవసరమని అన్నారు. పార్టీని బలోపేతం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, హిందూ ధర్మ పరిరక్షణ, ప్రపంచంలోనే భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నిలబటగలగే సత్తా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మాత్రమే ఉందని నమ్మి, ఆయన నాయకత్వ లక్షణాలు నచ్చి భారతీయ జనతా పార్టీలో చేరుతున్నానని తెలిపారు. తాను పేదలకు, దళితులకు చేస్తున్న సేవా కార్యక్రమాలు నచ్చి నావెంట కలిసి నడవడానికి దళిత నాయకుడు వరుసాల ప్రసాద్, దళితులందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బీజేపీ పార్టీని రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం చేయడానికి తనవంతు కృషి చేస్తానని వెల్లడించారు. ఈకార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, డాక్టర్ పల్లూరి జగన్నాథరావు శర్మ, కట్ట కళ్యాణ్, కాకినాడ పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మట్ట మంగరాజు, జగ్గంపేట నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ, కో-కన్వీనర్ కోన సురేష్, మండల అధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి, క్రియాశీల సభ్యత్వాల ప్రముఖ్ కాకి మణికంఠ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఇనకోటి బాపన్నదొర, మండల ఉపాధ్యక్షులు బత్తుల వెంకన్నబాబు, నాయకులు రామారెడ్డి, ముప్పిడి నాగేశ్వరరావు, కరిబండి నరసింహారావు, ముమ్మిడివరపు రామకృష్ణ, బీజేపీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

21న త్రినాధ్ గురు భవాని రాక

అనపర్తి, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) : అనపర్తి శేషగిరిరావుపేటలో గల సాయిరామ్ మందిరంలో జరిగే ఆధ్యాతిక కార్యక్రమానికి మాధవపట్నం త్రిశక్తి పీఠాధిపతి త్రినాధ్ గురు భవాని విచ్చేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 21 వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటల నుండి ఓం శక్తి సత్సంగం ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా జరుగనున్న కార్యక్రమానికి త్రినాధ్ గురూజీ రానున్నారని, దీనికి గాను సత్సంగ సభ్యులు , అధినేతలు , సాయిరాం కమిటీ సభ్యులు హాజరై వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు.

నేడు అయ్యప్ప ఆలయంలో కార్తీక వనసమారాధన : పాలమూరు శివాలయం వద్ద వేంచేసియున్న అయ్యప్ప స్వామి ఆలయం వద్ద బుధవారం కార్తీక వనసమారాధన నిర్వహిస్తున్నట్టు అయ్యప్ప భక్త బృందం సభ్యులు తెలిపారు. ఏటా నిర్వహించే అన్నసమారాధన కార్యక్రమంలో భాగంగా భక్తులు, గ్రామస్థులు, దాతల సహకారంతో ప్రజలకు కార్తీక వనసమారాధన నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు.

25 నుండి భగవద్గీత జ్ఞాన యజ్ఞం

అనపర్తి, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) :మండల పరిధిలో గల పాలమూరులో గల శ్రీ దత్త నాగ సాయి ఆనందాశ్రమం వద్ద ఈనెల 25 నుండి భగవద్గీత జ్ఞాన యజ్ఞం నిర్వహిస్తున్నట్టు అలయ ఛైర్మెన్ సత్తి దేవానంద బాబా తెలిపారు. కార్తీక మాసం సందర్భంగా పెద్దాపురంకి చెందిన గీతా ప్రచారకులు, మల్లిఖార్జున స్వామి చే ఈనెల 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు ఉదయం 10 గంటలకు భగవద్గీత జ్ఞాన యజ్ఞం జరుగనున్నట్లు బాబా తెలిపారు. ఈ అవకాశాన్ని భగవత్ భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

పేదలకు పట్టణాలలో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు స్వాగతిస్తున్నాం : సిపిఐ

మధురవాడ, నవంబర్ 19(ఆంధ్రపత్రిక): ఎన్నికల ప్రణాళికలో వాగ్దానం చేసినట్లు పేదలకు పట్టణాలలో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇస్తామని ప్రకటించిన విదంగా ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటామని ప్రకటించడాన్ని సిపిఐ స్వాగతిస్తున్నదని పార్టీ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు తెలిపారు. మంగళవారం జీవీఎంసీ 5 వ వార్డు నగరంపాలెం నుండి స్వతంత్ర నగర్లో ఉన్న సచివాలయం వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం 68, 69 వ నెంబర్ల సచివాలయ వెల్ఫేర్ కార్యదర్శులు గోపాలకృష్ణ, తరుణ్ గార్లకు ప్రజలు 186 వ్యక్తిగత ధరకాస్తులు అందజేశారు.

ఈ సందర్భంగా పైడిరాజు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వస్తే 4లక్షలు ఇస్తామ న్నారని ఇది సానుకూల నిర్ణయమని, పెరిగిన ధరలు దృష్టిలో పెట్టుకొని 5లక్షలు ఇచ్చి ఆదుకోవాలని, గత వైసీపీ ప్రభుత్వం నివాశాలకు 50 కీ "మీ " దూరంలో ఇళ్ల స్థలాలు ఇచ్చినందువలన వెళ్లలేకపోయారని కూటమి ప్రభుత్వం దగ్గరలో ఉన్న ప్రభుత్వ భూములు ఎంపిక చేసి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని సిపిఐ తరుపున కోరుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి వి సత్యనారాయణ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం డి బేగం, ఎన్ త్రినాద్, కె జగ్గా స్వామి, కె కుమార్ నగరంపాలెం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం

మధురవాడ, నవంబర్ 19(ఆంధ్రపత్రిక): భారతీయ జనతాపార్టీ భీమిలి నియోజకవర్గం మదురువాడ మండలం (5, 7 డివిజన్లు) సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం మిధులాపురిలో ఉన్న పార్టీ కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశానికి ఎన్నికల అధికారి (RO) గా జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ వాసుపల్లి శ్రీహరి అధ్యక్షత వహించి, సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మండల నాయకత్వాన్ని అభినందించారు, మండలంలోని పోలింగ్ బూత్ లను, పలు శక్తి కేంద్రాలుగా విభజించి బూత్ కమిటీలు నియోమకం కోసం శక్తి కేంద్రాలకు ఎన్నికల అధికారులను నియమించి ప్రతి పోలింగ్ బూత్ 11 మంది తగ్గకుండా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

భీమిలి నియోకవర్గం కన్వనర్ కంటుభక్త రామానాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని సాధారణ మరియు క్రియాశీల సభ్యత్వంలో ఎలాగైతే పనిచేశారో పోలింగ్ బూత్ కమిటీలను 100% పూర్తి చేసి నియోజక వర్గంలో ఆదర్శంగా నిలవాలన్నారు, కో కన్వీనర్ పసుపులేటి శ్రీనువాసరావు మాట్లాడుతూ వీలైనంత త్వరగా పోలింగ్ బూత్ కమిటీలను పూర్తి చేసి మండల కమిటికి అర్హత సాధించిన వాటిలో మదురువాడ మండలం ముందుండాలని అన్నారు. ఈ సమావేశం లో మండల అధ్యక్షులు సుబ్బరాజు నాగరాజు, జిల్లా కార్యదర్శి బండారు అనిల్ కుమార్, ఎన్నికల సహాయదికారు (ARO) లు యండా అప్పారావు, మరువాడ ఉదయ్ భాస్కర్ లు, 5 వ డివిజన్ అధ్యక్షులు, డిఆర్కే రాజు, నాయకులు, యువీ కొండలరావు, గండికోట పవన్ కుమార్, గట్టుపల్లి అప్పారావు, ఆశారాజు, బాజిత్ బేగ్, నేమాల వెంకటరమణ, పాల్గొన్నారు.

కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

సైబర్ నేరాల పట్ల అప్రమత్తం అవసరం - సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే కఠిన చర్యలు

ఈవ్ టీజింగ్ పైన పోలీస్ చర్యలు - పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యకిషోర్

కోరుకొండ, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక) : సంక్రాంతి వస్తుండడంతో అందుకు సంబంధించి కోడిపందాలు నిర్వహించినా, అందుకు ఏర్పాట్లు చేసినా కఠిన చర్యలు తప్పవని కోరుకొండ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సత్య కిషోర్ హెచ్చరించారు. కోరుకొండ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం నందు ఆ పరిధిలో సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ, సంక్రాంతిని పురస్కరించుకుని కోడిపందాలు నిర్వహించడం, కత్తులు కట్టడం, పందాలు నిర్వహణకు స్థలం కేటాయించడం చేస్తే, చర్యలు తప్పవన్నారు. అదేవి ధంగా ఈవిటీజింగ్ పాల్పడినా, సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టినా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా సారా అమ్మకాలు, గంజాయి అమ్మకాలు, రవాణా చేసే వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలన్నారు. అంతే కాకుండా పశువులను రోడ్లపైకి వదిలే స్తున్న వారు తక్షణమే వాటిని జాగ్రత్త పరుచుకోవాలని అలా కాని పక్షంలో పశువులకు సంబంధించిన యజమానులుపై కేసు నమోదు చేస్తామన్నారు. సైబర్ నేరాలకు ఎవరు గురి కాకుండా, సైబర్ నేరాలు ఏ విధంగా జరుగుతాయి, వాటిని అరికట్టడం ఎలా అనే అంశంపై, అలాగే ప్రజలు ఎవరూ కూడా సైబర్ క్రైమ్ బారిన పడకుండా మొబైల్ ఫోన్ కు ఏదైనా లింకులు వచ్చినట్లయితే వాటిని ఓపెన్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల కు తమ యొక్క వ్యక్తిగత డేటాను షేర్ చేయకూడదని తెలియజేశారు. కాలేజీలు, స్కూళ్ళు , బస్టాండ్ ల వద్ద ఇతర ప్రదేశములలో ర్యాగింగ్ ర్యాగింగ్ చేస్తే వారిపై కఠిన, చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. కోరుకొండ సర్కిల్ పరిధిలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు గుండాట, పేకాట, సార తయారు చేయడం, అమ్మడం, గంజాయి త్రాగడం, ట్రాన్స్పోర్ట్ చేయడం వాటి వివరములు పోలీస్ కు సమాచారం అందిస్తే దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

సమాచారం చెప్పిన వారి వివరములు గోప్యంగా ఉంచబడతాయని సీఐ తెలిపారు. వారికి ప్రోత్సాహక బహుమతులు కూడా అందజేస్తామని వివరించారు. కోరుకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ వై సత్య కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కోరుకొండ, సీతానగరం, గోకవరం పోలీస్ స్టేషన్ సబ్- ఇన్స్పెక్టర్లు శ్యామ్ సుందర్ , రామ్ కుమార్, పవన్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉభయ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోటీలో ఆరుగురు

కాకినాడ, నవంబర్ 19(ఆంధ్రపత్రిక): తూర్పు-పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు సక్రమంగా ఉన్నాయని రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలోని కోర్టు హాలులో అభ్యర్థుల సమక్షంలో నామినేషన్లు పరిశీలన చేశారు. ఆరుగురు అభ్యర్థులు వేసిన నామినేషన్లు అన్ని సక్రమంగా ఉన్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గానికి అభ్యర్థులుగా బుర్ర గోపి మూర్తి, గంధం నారాయణ రావు, నామా వెంకట లక్ష్మి, కవల నాగేశ్వరావు, పులుగు దీపక్, అహమద్ షేక్ పోటీలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గ సహాయ రిటర్నింగ్ అధికారి, కాకినాడ జిల్లా రెవిన్యూ అధికారి జె వెంకట్రావు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి అన్యాక్రాంతానికి గురవుతున్న విషయంపై స్థానికులు ఆందోళన

మధురవాడ, నవంబర్ 19(ఆంధ్రపత్రిక): జీవీఎంసీ ఆరో వార్డు పరిది కొమ్మాది రిక్షా కాలనీ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతానికి గురవుతున్న విషయంపై స్థానికులు మంగళవారం నాడు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. కొమ్మాది రిక్షా కాలనీ సమీపంలో ఉన్న మధురవాడ సర్వే సంఖ్య ఆరులో ఉన్న ప్రభుత్వ భూమి పై కొంతమంది కన్నేసి కాజేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానికులు కబ్జాదారుల చెర నుండి ప్రభుత్వ భూమిని కాపాడి స్థానిక ప్రజానీకానికి ఉపయోగపడేందుకు వీలుగా ఆ ప్రభుత్వ భూమిని సామాజిక భవనాన్ని నిర్మించాలని జిల్లా కలెక్టర్ కి, స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకుని వెళ్లి ఫిర్యాదు చేశారు. స్థానికుల ఫిర్యాదు మేరకు గంటా శ్రీనివాసరావు దృష్టిసారించి రూరల్ తాసిల్దారుకు చర్యలు తీసుకోమని ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే ఉత్తర్వులు ఇచ్చిన అన్యాక్రాంతానికి గురవుతున్న ప్రభుత్వ స్థలంలో ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు దృష్టి సారించి అన్యాక్రాంతానికి గురవుతున్న ప్రభుత్వ భూమిపై రక్షణ చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో స్థానిక రిక్షా కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

కార్తీక వన సమారాధన

అమలాపురం, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): అమలాపురం ఆర్యవైశ్య సీనియర్ కాదు సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కార్తీక వన సమారాధన కార్యక్రమం నల్లచెరువు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం వద్ద జరిగింది. ఉదయం ఉసిరి చెట్టు వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం సంఘ అధ్యక్షుడు యర్రమల్లి విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో 2025- 2026 సంవత్సరాలకు గాను నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకో వడం జరిగింది నూతన కార్యవర్గ అధ్యక్షునిగా యర్రమిల్లి విశ్వేశ్వరరావు, కార్యదర్శిగా నూలు సూర్య ప్రభాకర రావు, కోశాధికారిగా శ్రీకాకొలపు రాంపందు ఉపాధ్యక్షులుగా అప్పన హరి శివప్రసాద్, నంబూరి శ్రీనివాస్, గ్రంధి గుప్తాలను, మరి కొంతమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కార్యవర్గం మరి కొద్ది రోజుల్లో ప్రమాణస్వీకారం చేయనున్నట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్గా నియమింపబడిన కంకటాల రాంబాబుని సంఘ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల గేమ్స్ తో అలరించిన కార్యక్రమాలలో ఆర్యవైశ్య సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కుటుంబ సభ్యులు 200 మంది పైబడి పాల్గొన్నారు.

తక్షణమే ఆ కట్టడాలను కూల్చేయాలి..

(మొదటిపేజీ తరువాయి)

అంటూ పరస సురేష్ కుమార్ హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు.ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ బిల్డింగ్ రూల్స్ 26 ప్రకారం జిల్లా కలెక్టర్ అనుమతి లేకుండా వందల కోట్లతో కట్టడాలు నిర్మించారని పిటిషనర్ పేర్కొన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు.సీఆర్‌డీఏ, రెవెన్యూ అధికారుల నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా ప్రమాదకరమైన కట్టడాలు నిర్మించటం చట్టవిరుద్ధం అని న్యాయవాది వాదనలు వినిపించారు. పంచాయతీరాజ్ నిబంధనలకు అనుగుణంగా ఎటువంటి అనుమతులు తీసుకోకుండా రాజకీయ నాయకుల అండదండలతో కట్టడాలు నిర్మించారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. తక్షణమే ఆ కట్టడాలను కూల్చివేయాలి అంటూ పిటిషనర్ వాదనలు వినిపించారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం.. తక్షణమే కల్వరి టెంపుల్ యాజమాన్యాలకి నోటీసులు జారీ చేసింది. అనంతరం విచారణను 4 వారాలకు వాయిదా వేస్తూ ఏపీ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.

'మహా'లో నేడే పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

ఆ పార్టీలకు చెందిన రాష్ట్ర, కేంద్ర అగ్రనేతల హోరాహోరీ ప్రచారంతో ఇక్కడ తీవ్ర ఉత్కంఠనెలకొంది. 288 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నవంబర్ 20న బుధవారం పోలింగ్ జరగనుంది. అధికార మహాయుతి కూటమి, విపక్ష మహా వికాస్ అఘాడి మధ్య పోటీ నువ్వా-నేనా అన్న రీతిలో ఉండనున్న నేపథ్యంలో ఓటర్లు తమ ఓటును వినియోగించుకోబోతున్నారు. ఎన్‌డిఎ కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రధాని మోడీ ధీమాగా ఉన్నారు. ఈ క్రమంలో పోలింగ్ కోసం ఎన్నికల సంఘం భారీగా ఏర్పాట్లు చేసింది. ఉద్యోగులు తమ సామాగ్రిని తీసుకుని ప్రత్యేక వాహనాల్లో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాకు చేరుకున్నారు. ప్రధానంగా 5 నియోజకవర్గాల పైనే అందరి దృష్టి నెలకొంది. ఇక్కడ పోటీ మహా సంగ్రామాన్నే తలపించనుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వర్లి నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన అభ్యర్థిగా మిలంద్ దేవర పోటీ చేస్తుండగా, ఉద్ధవ్ థాకరే శివసేన తరఫున ఆయన కుమారుడు ఆదిత్య థాకరే బరిలో ఉన్నారు. మహారాష్ట్ర నవనిర్మాణ సేన నేత సందీప్ దేశ్‌పాండే సైతం తన అదృష్టం పరీక్షించుకుంటున్నాడు. సౌత్ ముంబై మాజీ ఎంపీ అయిన మిలంద్ దేవర అర్బన్ మిడిల్ క్లాస్ ఓటర్లపైనే ప్రధానంగా దృష్టి సారించారు. యూపీఏ-2 ప్రభుత్వంలో ఆయన సమాచార, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, షిప్పింగ్ శాఖ సహాయ మంత్రిగా కూడా పనిచేశారు. ఇక ఆదిత్య థాకరే 2019లో ఎన్నికల్లోకి అడుగుపెట్టి వర్లి నియోజకవర్గం నుంచి 89,248 ఓట్ల ఆధిక్యంతో ఘనవిజయం సాధించారు. కోవిడ్-19 సమయంలోనూ ఆదిత్య అందించిన సేవలకు మంచిపేరు వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ పాజిటివ్ పేషెంట్ల అడ్మిషన్ వ్యవహారాలను స్వయంగా ఆయన పర్యవేక్షిస్తూ వచ్చాయి. వర్లిలో మహా నవనిర్మాణ సేనకు పెద్దగా ఓటర్ల బలం లేకున్నప్పటకీ స్థానిక సమస్యలను పరిష్కరించడంలో సందీప్ దేశ్‌పాండేకు మంచి పేరుంది. ముఖ్యంగా మరాఠీ మాట్లాడే ఓటర్లలో ఆయనకు గుర్తింపు ఉంది.

గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి..

(మొదటిపేజీ తరువాయి)

జవాబిచ్చారు.గ్రామాల్లో చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల నిర్వహణకు నిధులు ఇచ్చామని వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం నిధులను సంపద సృష్టి కేంద్రాలకు కేటాయించామని తెలిపారు. చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చామని వివరించారు. గ్రామాలు స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉంచడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. డంపింగ్ యార్డు కోసం గ్రామాల్లో స్థల సేకరణ కష్టంగా ఉందని, డంపింగ్ యార్డుల సమస్యను కచ్చితంగా పరిష్కరిస్తామని పేర్కొ న్నారు. 10 నుంచి 12 గ్రామాలకు కలిపి కామన్ గా డంపింగ్ యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్టు పవన్ కల్యాణ్ వెల్లడించారు.

విశాఖలో అత్యాచార ఘటన..

అమరావతి,నవంబరు 19 (ఆంధ్రపత్రిక):విశాఖలో లా స్టూడెంట్ అత్యాచార ఘటనపై రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పందించారు. విశాఖ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడిన మంత్రి.. ఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అత్యాచారానికి పాల్పడ్డ యువకులను కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుం టామని సీపీ మంత్రికి తెలిపారు. విశాఖలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని.. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుం దని మంత్రి అనిత తెలిపారు.

ఎంపీ అవినాశ్ రెడ్డికి సుప్రీం నోటీసులు

(మొదటిపేజీ తరువాయి)

చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం నేడు విచారణ చేప ట్టింది.సునీత తరఫున ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. వివేకా హత్యకు సంబంధించి మొదటి నుంచి జరిగిన పరిణామాలను లూథ్రా సీజేఐ బెంచ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన వ్యక్తిని శివశంకర్ రెడ్డి కుమారుడు డాక్టర్ చైతన్యరెడ్డి జైలుకు వెళ్లి బెదిరించారని సిద్ధార్థ లూథ్రా సీజేఐ బెంచ్ కు తెలియజేశారు. వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం అవినాశ్ రెడ్డి, చైతన్యరెడ్డిలను ప్రతివా దులుగా చేర్చేందుకు అంగీకరించింది. ఈ క్రమంలో వారిద్దరికీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసు తదుపరి విచారణను వచ్చే ఏడాది మార్చి మొదటి వారానికి వాయిదా వేసింది.ఇక వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత ఏపీ అసెంబ్లీకి వెళ్లారు. రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనితతో ఆమె భేటీ అయ్యారు. తన తండ్రి హత్య కేసు గురించి ఆమెతో చర్చించారు. ఈ కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి, జైలు అధికారులకు రాసిన లేఖపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. అనంతరం సీఎంఓ అధికారులను కూడా ఆమె కలిశారు. తన తండ్రి హత్య కేసులో పురోగతిపై చర్చించారు. కేసు పురోగతికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.

వణికిస్తున్న చలి

(మొదటిపేజీ తరువాయి)

చేసుకున్నాయి. రాత్రివేళ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. రాబోయే కొద్దివారాలు ఇదే పరిస్థితి కొనసాగే అవ కాశముందని వాతావరణ శాఖ తాజా హెచ్చరిక డిసెంబర్-జనవరి నాటికి తీవ్రమయ్యే అవకాశం ఉందని తెలిపింది. కొన్ని జిల్లాల్లో 6 నుంచి 7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అధికారుల మాట. ఏపీలోని ఉమ్మడి విశాఖ జిల్లా విషయానికొస్తే.. మన్యంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకీ పడిపోతున్నాయి. ప్రస్తుతం 11 మండలాలను చలి వణికిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. పాడేరు, అరకు, లంబసింగి వంటి ప్రాంతాల్లో రాత్రి వేళ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కి పడిపోయాయి. అరకులో 8. 9 డిగ్రీలు, డుంబ్రిగూడ లో 9.7, మాడుగులలో 10 డిగ్రీలు, ముంచంగిపుట్టు, హుకుంపేటలో 10.9 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. ఆయా ప్రాంతాల్లో ఉదయం 10 గంటల వరకు సూర్యుడు కనిపించలేదు. సాయంత్రం నాలుగు గంటల నుంచి చలి మొదలవుతోంది. మన్యం ప్రాంతంలో ఉష్ణోగ్రతలు తగ్గడంతో సెల్‌ఫోన్ సిగ్నల్స్ సమస్యగా మారింది. సెల్ సిగ్నల్స్ రాక ఇబ్బందులు పడుతున్నారు పర్యాటకులు. రాత్రివేళ తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు చలి మంటలు వేస్తున్నారు. తెల్లవారుజాము నుంచే రోడ్లపై పొగమంచు కమ్మేస్తోంది. చాలా చోట్ల పగటి వేళ వాహనదారులు లైట్లు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ విషయానికొస్తే.. రెండురోజులుగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగింది. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ 10 నుంచి 12 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. పటాన్‌చెరులో 12.4 డిగ్రీలకు పడిపోయింది. తెలంగాణ అంతటా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. రాజన్న సిరిసిల్లలోని వీర్నపల్లిలో రాష్ట్రంలో అత్యల్ప ఉష్ణోగ్రత 13.9 డిగ్రీలు నమోదు కాగా, కనిష్ట ఉష్ణోగ్రత 12.0 డిగ్రీలుగా ఉంది. రాబోయే కొన్ని వారాల పాటు చలిగాలులు కొనసాగుతాయని ఐఎండీ అంచనా వేసింది. కొమురం భీం జిల్లా సిర్పూర్ లో 10.5 ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా పొచ్చెరలో 11.8 డిగ్రీలుగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. నిర్మల్ జిల్లా కుంటాలలో 12.6 డిగ్రీలు కాగా.. ఇక మంచిర్యాల జిల్లా ర్యాలీ లో 13.1 గా కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు అయింది. మిగతా జిల్లాల్లోనూ చలిగాలులు వీస్తున్నాయి. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

థాయిలాండ్‌లో నరకయాతన

(మొదటిపేజీ తరువాయి)

సంఘ టనకు సంబంధించి ప్రయాణికులు సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు వైరల్‌గా మారా యి. ఎయిరిండియాకు చెందిన ఓ విమానం 100 మందికి పైగా ప్రయాణికులతో నవం బరు 16న థాయ్‌లాండ్ నుంచి ఢిల్లీకి బయలుదేరింది. టేకాఫ్ అయిన కాసేపటికే దానిలో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో గంటల పాటు ప్రయాణికులు వేచి చూడాల్సి వచ్చింది. అలా 80 గంటలుగా థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో చిక్కుకుపోయాం అంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. ఢిల్లీకి వెళ్లేందుకు ప్రయాణికులంతా సిద్ధమయ్యారు. కానీ, విమానంలో చిన్న సాంకేతిక లోపం తలెత్తినట్లు ఎయిర్‌లైన్స్ మాకు తెలియజేసింది. దీంతో తొలుత ఆరు గంటల పాటు ఎయిర్‌పోర్టులోనే వేచి చూశాం. ఆ తర్వాత సిద్ధంగా ఉన్న విమానంలో మమల్ని ఎక్కించారు. టేకాఫ్ అయిన రెండు గంటల తర్వాత ఫుకెట్‌లో మళ్లీ విమానాన్ని ల్యాండ్ చేశారు. మరోసారి సాంకేతిక లోపం కారణంగానే అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు సిబ్బంది తెలిపారు. అలా 80 గంటలుగా ఎయిర్‌పోర్టులోనే చిక్కుకుపోయాం. చిన్నారులు, పెద్దలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఓ ప్రయాణికుడు పోస్టు పెట్టాడు. ఈ సంఘటనపై ఎయిర్‌లైన్స్ సంబంధిత వర్గాలు స్పందించాయి. టేకాఫ్ తర్వాత సాంకేతిక లోపం కారణంగా అత్యవసర ల్యాండింగ్ చేయాల్సి వచ్చింది. ప్రయాణికులకు వసతులు కల్పించాం. కొందరిని వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ఏర్పాట్లు చేశాం. మరో 40 మంది ఇప్పటికీ ఫుకెట్‌లోనే ఉన్నారు. మరి కొన్ని గంటల్లో వారిని కూడా సురక్షితంగా పంపించేందుకు ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నాయి.

ఎపికి పోలవరం జీవనాడి

(మొదటిపేజీ తరువాయి)

సంరక్షణకు చర్యలు తీసుకుం దామని.. సాగునీటి సంరక్షణపై సభ్యులంతా అవగాహన పెంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. "పట్టిసీమను ఏడాదిలో పూర్తి చేసి రాయలసీమకు నీళ్లు ఇచ్చాం. ఒకే రోజులో 32 వేల క్యూబిక్ మీటర్లకు పైగా కాంక్రీట్ పనులు చేశాం. గతంలో 414 రోజుల్లోనే పోలవరం డయాఫ్రమ్ వాల్ పూర్తి చేశాం. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రికి డయాఫ్రమ్ వాల్ అంటే ఏంటో తెలియదు. 2014-19 మధ్య పోలవరం ప్రాజెక్టు పనులు 72 శాతం మేర పూర్తి చేశాం. 28 సార్లు ప్రత్యక్షంగా ప్రజెక్టును సందర్శించాను. 80 సార్లకుపైగా ప్రాజెక్టుపై వర్చువల్‌గా సమీక్షించాను. తెదేపా ప్రభుత్వం కొనసాగి ఉంటే ఇప్పటికే పోలవరం పూర్తయ్యేది.మాపై కక్షతో పోలవరం ప్రాజెక్టు ఆపేస్తున్నట్లు గత ప్రభుత్వం ప్రకటించింది. మూర?త్వం, చేతకానితనం వల్ల గత ప్రభుత్వం ప్రాజెక్టు పనులను ఆపేసింది. 2014-19 మధ్య మేం కష్టపడితే.. వైకాపా ప్రభుత్వం వచ్చి నాశనం చేసింది. తొందరపాటు తగదని కేంద్ర సంస్థ చెప్పినా.. గత ప్రభుత్వం వినలేదు. సరిగా పర్యవేక్షించకపోవడంతో డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. ఒక వ్యక్తి దుర్మార్గపు ఆలోచనలు రాష్ట్రానికి శాపంగా మారాయి. గత ప్రభు త్వ నిర్వాకం వల్ల రాష్ట్రానికి రూ. వేల కోట్లు నష్టం వాటిల్లింది. కేవలం 3.08 శాతం పనులు మాత్రమే చేసింది. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ మంత్రికి టీఎంసీకి, క్యూసెక్కులకు తేడా తెలియదు. పోలవరం గురించి అడిగితే పర్సెంటా. అర పర్సెంటా అని అవహేళన చేశారు. రాయలసీమలో ఎక్కడ చూసినా తెదేపా ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టులే ఉన్నాయి. పోలవరం ఎత్తు కచ్చితంగా 45.72 మీటర్లు ఉంటుంది. 2014-19 మధ్య ప్రాజెక్టుపై రూ.16,493 కోట్లు ఖర్చు చేశాం. గత ప్రభుత్వం కేవలం రూ.4,099 కోట్లు ఖర్చు చేసింది. ప్రాజెక్టుకు రెండేళ్లలో రూ.12,157 కోట్లు ఇచ్చేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. జనవరి నుంచి కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణం ప్రారంభం కానుంది. 2026 మార్చిలోపు డయాఫ్రమ్ వాల్ పూర్తవుతుంది. 2027లోపు పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం" అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. రహదారుల నిర్వహణపై వినూత్నంగా ఆలోచించానని ముఖ్యమంత్రి చంద్ర బాబు తెలిపారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి రహదారుల నిర్వహణ అప్పగించే యోచన చేస్తున్నట్టు చెప్పారు. ఉభయ గోదావరి జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా దీన్ని అమలు చేసేందుకు ఆలోచిస్తున్నామని చెప్పారు. "ఐదేళ్లలో రాష్ట్రంలో రహదారులపై లక్షలాది గుంతలు ఏర్ప డ్డాయి. రోడ్ల మరమ్మతులకు రూ.850 కోట్లు మంజూరు చేయడంతో పనులు జరుగు తున్నాయి. జనవరిలో పండుగల సందర్భంగా రాష్ట్రానికి ఎవరైనా వస్తే మెరుగైన రహదా రులు కనిపించాలనే ఉద్దేశంతో.. దృఢ సంకల్పంతో ముందుకుపోతున్నాం.

మన దగ్గర డబ్బుల్లేవు.. ఆలోచనలు ఉన్నాయి. ఒక ఆలోచన దేశాన్ని, ప్రపంచాన్ని మారుస్తుంది. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాల్లో ఉన్న రోడ్ల నిర్వహణ జాతీయ రహదారుల మాదిరిగా టెండరు పిలిచి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి ఇస్తాం. గ్రామం నుంచి మండల కేంద్రానికి ఎక్కడా టోల్ ఫీజు ఉండదు. మిగిలిన చోట్ల టోల్ ఉంటుంది.. అది కూడా బస్సులు, కార్లు, లారీలకు మాత్రమే యూజర్ ఛార్జి ఉటుంది. ఈ విధానం బాగుంటుందని ప్రయోగాత్మకంగా గోదావరి జిల్లాల్లో అమలు చేద్దాం" అని సీఎం అసెంబ్లీలో ప్రకటించారు.

శబరిమలకు పోటెత్తిన భక్తులు..

శబరిమల,నవంబర్ 19 : శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుండి భారీగా భక్తులు క్యూ లైన్ లో వేచి ఉన్నారు. వేలాది సంఖ్యలో తరలిరావడంతో అయ్యప్ప నామస్మరణతో శబరి మారుమోగిపోతుంది. దర్శనానికి దాదాపు పది గంటల సమయం పడుతోంది. సన్నిధానం నుండి పంబ వరకు భక్తులు క్యూ లైన్ లో వేచి చూస్తున్నారు. మండల పూజలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. భక్తుల రద్దీని ముందే ఊహించిన ట్రావెన్ కోర్ దేవస్థానం కమిటీ వారికోసం సహాయక చర్యలను చేపట్టింది.భక్తులను క్యూ లైన్ లో వెళ్లే విధంగా సిబ్బంది చూస్తున్నారు. అదేవిధంగా కాలినడకన వెళ్లే భక్తులకు అత్యవసర సాయం కోసం మెడికల్ క్లినిక్ లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా కాలినడకన వెళ్లే భక్తులకు ఎలాంటి ఇబ్బంది ఎదురైనా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి సాయం చేస్తున్నారు. మరోవైపు ఆన్లైన్ లో టికెట్లు బుక్ చేసుకోవడం ద్వారా కమిటీ దర్శనాన్ని కల్పిస్తోంది. అయినా బక్తులు తగ్గకపోవడంతో దర్శనానికి చాలా

సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఈనెల పూర్తయ్యే వరకు భక్తుల తాకిడి అధికంగానే ఉంటుందని అధికారులు తెలిపారు.

అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ

(మొదటిపేజీ తరువాయి)

అని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ప్రశ్నించారు. దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం నానాటికీ పెరిగిపోతోంది. దీనికితోడు పొగమంచు కప్పేయడంతో గాలి నాణ్యతా సూచీ అత్యంత తీవ్రస్థాయికి పడిపోయింది. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్పందిస్తూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఇలాంటి పరిస్థితుల్లో ఢిల్లీ దేశ రాజధానిగా కొనసాగాల్సి ఉందా అని ప్రశ్నించారు. కాలుష్య నగరాల జాబితా గణాంకాలకు సంబంధించి ఓ టేబుల్‌ను పోస్ట్ చేసిన థరూర్.. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరంగా ఢిల్లీ మారింది. ఇక్కడ ప్రమాదకర కాలుష్య కారకాలు నాలుగు రెట్లు పెరిగాయి. రెండో అత్యంత కాలుష్య నగరం ఢాకాతో పోలిస్తే ఢిల్లీలో ప్రమాద స్థాయి 5 రెట్లు ఎక్కువగానే ఉంది. ఇలాంటి విపత్కర పరిస్థితిని కొన్నేళ్లుగా చూస్తున్నా, కేంద్రం మాత్రం దీని గురించి పట్టించుకోవట్లేదు. నవంబరు నుంచి జనవరి మధ్య ఈ నగరం నివాసయోగ్యంగానే ఉండట్లేదు. మిగతా సమయాల్లోనూ అంతంత మాత్రంగానే జీవనం సాగించగలం. ఇలాంటి పరిణామాల మధ్య ఢిల్లీని ఇంకా దేశ రాజధానిగా కొనసాగించాలా అని రాసుకొచ్చారు. మరోవైపు మంగళవారం కూడా పొగమంచు కమ్మేసింది. దీంతో సగటు గాలి నాణ్యతా సూచీ పడిపోయింది. చాలా ప్రాంతాల్లో ఇది 500 మార్క్‌ను దాటిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీంతో వరుసగా రెండోరోజు ఆరెంజ్ అలర్ట్ కొనసాగుతోంది. పొగమంచు కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు కన్పించని పరిస్థితి నెలకొంది. దీంతో పలు విమానాలు, రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొన్ని ఆలస్యంగా నడుస్తుండగా మరికొన్ని రద్దయ్యాయి. ప్రయాణికులు తమ ప్రయాణాలకు అదనపు సమయం కేటాయించుకోవాలని ఎయిర్‌లైన్లు అడ్వైజరీ జారీ చేస్తున్నాయి.ఢిల్లీ వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టడంలో అలసత్వంపై ఢిల్లీ సర్కారును ధర్మాసనం నిలదీసింది.

25 నుంచి శీతాకాల సమావేశాలు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. సమావేశాల్లో భాగంగా 24న అఖిలపక్ష భేటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పార్లమెంట్‌అనెక్స్‌లో ఈ భేటీ ఉంటుంది. పార్లమెంట్ సమావేశాలకు ముందు అఖిలపక్ష భేటీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సమావేశాల్లో నిర్మాణాత్మక చర్చ ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులు, అంశాలపై చర్చిస్తామన్నారు. నిర్మాణాత్మక చర్చ కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. నవంబర్ 24న కేంద్రం అఖిల పక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు మంగళవారం ప్రకటించారు. పార్లమెంట్ ఉభయ సభల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లను సభా వ్యవహారాలపై చర్చించేందుకు కేంద్రం సమావేశానికి ఆహ్వానించింది. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు కేంద్రం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఈ నెల 26న ప్రత్యేక వేడుకలు జరగనున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించిన న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులు సమావేశం కానున్నారు. కాగా ఇదివరకూ నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 2015 నుంచి నవంబర్ 26ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ శీతాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు మొదలైనవి సభ ముందుకు రాబోతున్నట్టు తెలిసింది. ఈ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదింపజేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. గురుగావ్ ఎన్నికల ప్రచారంలోనూ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. మరోవైపు విపక్షాలు జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దీంతో విపక్షాలు, అధికార సభ్యుల మధ్య వాడి వేడి చర్చ సాగే అవకాశం ఉంది.

హిందూ ధర్మాన్ని కాపాడాలి

(మొదటిపేజీ తరువాయి)

మండలి తీసుకున్న నిర్ణ యాల పట్ల భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ హర్షం వ్యక్తం చేసింది.టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాలు, ఆమోదించిన తీర్మానాలను స్వాగతిస్తోన్నామని తెలిపింది.సోమవారం సమావేశమైన కొత్త పాలక మండలి పలు కీలక నిర్ణయా లను తీసుకున్న విషయం తెలిసిందే. సామాన్య భక్తులకు రెండు, మూడు గంటల్లో దర్శనం కల్పించడం ఇందులో కీలకం. శ్రీనివాససేతు పేరును మళ్లీ గరుడ వారధిగా మార్చడం, అలిపిరిలో దేవలోకానికి కేటాయించిన 20 ఎకరాల భూమిని టీటీడీకి అప్పగించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని నిర్ణయించింది.అలాగే- టీటీడీలో పని చేస్తోన్న అన్యమత ఉద్యోగస్థలను సాగనంపాలనీ తీర్మానించింది బోర్డు. వారికి స్వచ్ఛంద పదవీ విరమణ కల్పించడం ఇతర ప్రభుత్వ శాఖల్లోకి సర్దుబాటు చేయాలని నిర్ణయించింది. అలాగే- తిరుమలలో రాజకీయాలను మాట్లాడటంపైనా నిషేధం విధించింది. నిబంధనలను అతిక్రమిస్తే కేసులను పెట్టాలని పేర్కొంది.స్థానికులకు ప్రతి నెల మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం కల్పించాలని, శ్రీవాణి ట్రస్టు రద్దు చేసి టికెట్ల విక్రయం ద్వారా వచ్చే సొమ్మును టీటీడీ అకౌంట్‌లోనే జమ చెయ్యాలని, ప్రైవేట్ బ్యాంకులోని డిపాజిట్‌లు ప్రభుత్వ బ్యాంకులకు బదలాయించాలనీ నిర్ణయించింది.ఆయా నిర్ణయాలన్నింటినీ తాము స్వాగతిస్తోన్నామని బీజేపీ లోక్‌సభ సభ్యురాలు, పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. హిందూ ధర్మాన్ని పరిరక్షించేలా, సనతన సంప్రదాయాలను మరింత బలోపేతం చేసేలా బోర్డు నిర్ణయాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. అన్నింటికీ మించి- టీటీడీలో పని చేస్తోన్న అన్యమత ఉద్యోగులను సాగనంపాలని నిర్ణయిండం గొప్ప విషయమని పురందేశ్వరి చెప్పారు. ఆలయ కమిటీలు, పాలక మండళ్లు, నామినేటెడ్ పదవుల్లో హైందవేతరులు ఉండకూడదనేది తమ అభిమతమని, దీనిపై చాలా కాలం నుంచి పోరాటం చేస్తూ వచ్చామని అన్నారు.హిందూ ధర్మం గురించి తెలియని వాళ్లు, దాని గురించి అర్థం చేసుకోలేని వాళ్లకు అలాంటి పదవులు ఇవ్వడం వ్యర్థమని పురందేశ్వరి చెప్పారు. హిందూధర్మాన్ని గౌరవించని వాళ్లకు ఆలయాల్లో పదవులు ఇస్తే తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేరని ఆమె స్పష్టం చేశారు.టీటీడీ సహా అన్ని ఆలయాల కమిటీలు, పాలక మండళ్లతో పాటు ఉద్యోగాల్లో అన్యమతస్తులు ఉండకూడదనే విషయం అయిదారు నెలల కిందటే తాము సంతకాల ఉద్యమాన్ని చేపట్టామని పురందేశ్వరి గుర్తు చేశారు. తమ ఆలోచనలకు టీటీడీ కొత్త పాలక మండలి కార్యరూపాన్ని ఇచ్చిందని కితాబిచ్చారు.

నింగిలోకి దూసుకుపోయిన

జీశాట్-20

(మొదటిపేజీ తరువాయి)

ఫ్లోరిడా కేప్ కెనావెరల్ వేదికగా ఈ ప్రయోగాన్ని నిర్వహించారు. సుమారు 34 నిమిషాల పాటు ప్రయాణించిన తర్వాత ఉపగ్రహాన్ని కక్షలోకి ప్రవేశ పెట్టారు. కాగా, 4700 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని మన రాకెట్‌లు తీసుకెళ్లేందుకు సాధ్యపడలేదు.. దీంతో స్పేస్ ఎక్స్ ద్వారా ఇస్రో ప్రయోగించింది. జీశాట్-20 శాటిలైట్ 14 ఏళ్ల పాటు సేవలు అందించనుంది. వాణిజ్య పరంగా ఇస్రో, స్పేస్‌ఎక్స్ మధ్య ఇదే తొలి ప్రయోగం అని చెప్పాలి. భారత్‌లోని మారుమూల ప్రాంతాలు, అండమాన్ నికోబార్, లక్షద్వీప్ లాంటి ద్వీపాల్లోనూ ఇంటర్నెట్ సేవలను అందించడమే ఈ ఉపగ్రహం యొక్క ప్రధాన లక్ష్యం. అంతేకాకుండా అడ్వాన్స్‌డ్ బ్యాండ్ ఫ్రీక్వెన్సీ లక్ష్యంగా ఇస్రో దీన్ని తయారు చేసింది. జీశాట్-ఎన్2 శాటిలైట్ ద్వారా విమానాల్లో వై-ఫై సేవలు మరింత విస్తృతం కాబోతున్నాయి.

నాపై అసత్య ప్రచారాలు

అసత్య ప్రచారానికి బీజేపీ రూ.500 కోట్లు ఖర్చు చేసింది

ప్రజల్లో విద్వేషాన్ని రగిల్చేందుకు యత్నిస్తోంది

సీఎం హేమంత్ సోరెన్ ఆరోపణలు

రాంచి,నవంబర్ 19 : తనపై అసత్య ప్రచారం చేసేందుకు బీజేపీ భారీ మొత్తంలో డబ్బులు ఖర్చు పెడుతోందంటూ ఝూరండ్ సీఎం హేమంత్ సోరెన్ ఆరోపణలు చేశారు. ప్రజల్లో విద్వేషాన్ని రగిల్చేందుకు యత్నిస్తోందన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రచారంలో బీజేపీ తనపై చేసిన ఆరోపణలపై ముఖ్యమంత్రి ఎక్స్ (ట్విటర్) వేదికగా రియాక్ట్ అయ్యారు. ప్రజల్లో నాపై విద్వేషాన్ని వ్యాప్తి చేసేందుకు కాషాయ పార్టీ ట్రై ఏకంగా రూ. 500 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. అలాగే, రాష్ట్రంలోని సంకీర్ణ సర్కార్ గురించి అసత్య ప్రచారం చేసేందుకు 9 వేలకు పైగా వాట్సప్ గ్రూప్‌లను సృష్టించిందన్నారు. కానీ, నేను ఝూర?ండ్ బిడ్డని.. ఈ గడ్డపై ఇలాంటి సంస్కృతికి తావు లేదని పిలుపునిచ్చారు. అలాంటి పనులు ఎప్పటికీ చేయలేనని సీఎం హేమంత్ సోరెన్ చెప్పుకొచ్చారు. ఇక, బిహార్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి కొందరిని ప్రచారానికి కాషాయం పార్టీ తీసుకొచ్చిందని ఝూరండ్ సీఎం ఆరోపించారు. వారితో నాకు వ్యతిరేకంగా మాట్లాడించి.. ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్లాన్ చేస్తుందన్నారు. ఇందు కోసం ఒక్క నియోజకవర్గంలోనే రూ.కోటికి పైగా ఖర్చు పెట్టంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఎన్నికల ప్రచారం చేయకుం డా అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.. ఎన్నికల బాండ్లు, నకిలీ ఔషధాలు, నకిలీ వాక్సిన్లతో మేము ప్రజల జీవితాలతో ఆడుకోలేదని ముఖ్యమంత్రి సోరెన్ మండిపడ్డారు.

మరోసారి డీప్‌ఫేక్ వ్యవహారం

(మొదటిపేజీ తరువాయి)

ఇస్తున్నట్లుగా ఉన్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఆర్‌బీఐ స్పందించింది. ఇలాంటి వీడియోల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది.ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతున్నట్లుగా ఉన్న డీప్‌ఫేక్ వీడియోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఆర్‌బీఐ కొన్ని పెట్టుబడి పథకాలు తీసుకొస్తోందని, ఫలానా పెట్టుబడి పథకంలో మదుపు చేయాలని సూచిస్తున్నట్లుగా ఉన్న వీడియోలు సర్క్యులేట్ అవుతున్నాయి. ఈ వ్యవహారం ఆర్‌బీఐ దృష్టికి రావడంతో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు సూచించింది. సదరు వీడియోలతో ఆర్‌బీఐ అధికారులకు సంబంధం లేదని, అవన్నీ ఫేక్ అని స్పష్టంచేసింది. ఆర్‌బీఐ ఎప్పుడూ పెట్టుబడులకు సంబంధించిన సలహాలు ఇవ్వబోదని గుర్తుచేసింది.గతంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ కూడా ఇదే తరహా అడ్వైజరీని జారీ చేసింది. ఎన్‌ఎస్‌ఈ ఎండీ, సీఈఓ ఆశిష్ కుమార్ కొన్ని స్టాక్స్ ఇస్తున్నట్లుగా డీప్‌ఫేక్ వీడియోలు రూపొందించడంపై ఎన్‌ఎస్‌ఈ స్పందించింది. ఇలాంటి ఫేక్, ఏఐ జనరేటెడ్ వీడియోల బారిన పడొద్దని మదుపర్లకు సూచించింది.

వేడుకగా కార్తీక దీపోత్సవం

- దీపోత్సవం జ్ఞాన జ్యోతులు వెలిగించాలి
- కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతీ స్వామి స్వామిజీ...
- గోవిందనామస్మరణతో మారుమోగిన టీటీడీ పరిపాలన భవనం మైదానం
- భారీ సంఖ్యలో హాజరైన భక్తులు

తిరుమల, నవంబర్ 18 (ఆంధ్రపత్రిక):వైష్ణవం, శైవం, శాక్తేయం తదితర సర్వ సంప్రదాయాలకు కార్తీకమాసం శ్రేష్ఠమైనదని, ఈ మాసంలో దైవ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వందల రెట్లు అధికంగా ఫలితం కలుగుతుందని కుర్తాళం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతీ స్వామి స్వామిజీ ఉద్ఘాటించారు. టీటీడీ పరిపాలనా భవనంలోని మైదానంలో సోమవారం రాత్రి అత్యంత వైభవంగా కార్తీక మహాదీపోత్సవం నిర్వహించారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై సామూహిక దీపారాధన చేశారు. ఈ సందర్భంగా సిద్దేశ్వరానంద భారతీ స్వామి స్వామిజీ అనుగ్రహ భాషణం చేస్తూ దీపాన్ని వెలిగిస్తే మనలోని అజ్ఞానం అనే అంధకారం తొలగి జ్ఞానం అనే వెలుగు ప్రకాశిస్తుందన్నారు. కార్తీక మాసంలో టీటీడీ ఆధ్వర్యంలో దీపోత్సవం నిర్వహించడం సంతోషకరమన్నారు. శివ కేశవుల వైశిష్ట్యం, దీపం ప్రాముఖ్యత, దీపారాధన వల్ల అజ్ఞాన మనే చీకటిని పారద్రోలి ప్రజల హృదయాల్లో ఆధ్యాత్మిక జ్ఞానదీపాలు వెలిగించాలని శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ఈ సందర్భంగా ప్రార్థిస్తున్నానని చెప్పారు.దైవనామాన్ని జపిస్తే దీర్ఘాయువు కలుగు తుందన్నారు. దీపోత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ శ్రీనివాసుని కటాక్షం కలగాలని స్వామీజీ ఆకాంక్షించారు. శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసింది. టీటీడీ ఈవో జె.శ్యామల రావు, బోర్డు సభ్యులు జంగా కృష్ణమూర్తి, భాను ప్రకాష్ రెడ్డి, జేఈవో వీరబ్రహ్మం, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధానార్చ కులు వేణు గోపాల దీక్షితులు, కృష్ణశేషాచల దీక్షితులు,, హెచ్డీపీపీ ప్రత్యేక అధికారి రాజగోపాల్, సెక్రటరీ రఘునాథ్, అడిషనల్ సెక్రటరీ శ్రీ రాంగోపాల్, వేద పండితులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

కార్తీక మహా దీపోత్సవం ఇలా...

ముందుగా ఎస్వీ వేద విశ్వవిద్యాలయం వేదపండితులు యతి వందనం, వేదస్వస్తి అనంతరం దీప ప్రాశస్త్యాన్ని తెలియజేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి, శ్రీ చతుర్భుజ మహాలక్ష్మి అమ్మవారికి తిరుమల శ్రీవారి ఆలయ అర్చకులు వైఖానస ఆగమశాస్త్రబద్ధంగా విష్వక్సేన పూజ, పుణ్యా హవచనం, శ్రీనివాసర్చన నిర్వహించారు. ఎస్వీ వేద విశ్వవి ద్యాలయం పండితులు విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణం చేశారు. ఆ తర్వాత అర్చక స్వాములు శ్రీ మహాలక్ష్మి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్వీ సంగీత, నృత్య కళాశాల ఆధ్వర్యంలో ప్రదర్శించిన నృత్య రూపకం భక్తులను ఆద్యంతం ఆకట్టుకుంది. భక్తులతో దీప మంత్రం మూడు సార్లు పలికిస్తూ సామూహిక లక్ష్మీ నీరాజనం సమర్పించారు. ఈ సందర్భంగా భక్తులందరూ ఒక్కసారిగా చేసిన దీపారాధనతో మైదానం వెలుగుతో నిండిపోయింది. చివరగా టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గోవిందనామాలు పాడుతుండగా నక్షత్రహారతి, కుంభహారతి సమర్పించారు.

గృహ మరియు పట్టణ వ్యవహారాల కమిటీ పర్యటనలో భాగంగా గోవాలో కమిటీ చైర్మన్ మరియు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డికి మరియు ఇతర కమిటీ సభ్యులకు స్వాగతం పలికిన గోవా రాష్ట్ర ఎస్‌బిఐ మరియు కెనరా బ్యాంకు అధికారులు...

పుట్ట తేనె, డ్రైఫ్రూట్స్‌తో పరమేశ్వరునికి అభిషేకం

రుద్రునికి రుద్రాక్ష ధారణ

రుద్రునికి రుద్రాక్ష ధారణ...

పరమేశ్వరునికి పుట్ట తేనె డ్రైఫ్రూట్స్‌తో అభిషేకం...

హైదరాబాదు,నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): కార్తీక మాసములో విశేషమైన పరమేశ్వరుని జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో మల్లన్నకు అభిషేకం, సంకట హర చతుర్థి సందర్భంగా వినాయకునికి అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. కార్య సిద్ధి కలగాలని గరికతో పూజ, మరియూ వినాయకునికి ఇష్టమైన కుడుములు, ఉండ్రాళ్ళ నైవేద్యం సమర్పించారు. మంగళవారం అమ్మవారికి, శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం ధ్వజస్తంభం వద్ద ఆకాశ దీపం కార్యక్రమం నిర్వహించారు. పరమేశ్వరుని జన్మ నక్షత్రం సందర్భంగా ప్రదోషకాలంలో పూజ, 1008 దీపాలను వెలిగించి సహస్ర దీపాలంకరణ దీపోత్సవం, స్వామివారికి ఉయ్యాలలో పవళింపు సేవ నిర్వహించారు. మహిళలు భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పామర్తి సౌజన్య, గాదిరాజు సుభాషిణి, వాకిటి పుష్పలత, సరిత, ఆత్కూరి సత్య రాణీ తదితరులు పరమేశ్వరుని గీతాలను ఆలపించారు."ఆరుద్రా" నక్షత్రమును పురస్కరించుకుని "మహాదేవునికి" విశేషముగా పంచామృతాలతో,మంగళ ద్రవ్యాలతో, బహుభీజ పండ్ల రసములతో, విశేషముగా పుట్టతేనెతో, డ్రైఫ్రూట్స్‌తో, అభిషేకాలు చేశారు. అనంతరం "త్రయంబకం యజామహే సుగంధిం పుష్టి వర్ధనం "నామం స్మరిస్తూ "భక్తుల సంపూర్ణ ఆరోగ్యం కోసం వీభూదితో మల్లన్నకు బస్మాభిషేకం చేశారు.

"బిల్వ దళములతో"-భిల్వార్చన, "కాశీ" నుండి తెచ్చిన "రుద్రాక్షలు..

రుద్రాక్షమాలలతో" పరమేశ్వరునికి విశేష అలంకారం చేశారు."శివాష్టోత్తరముతో" శతనామ రుద్రాక్షలతో పండితులు అష్టోత్తరము చేశారు. ధూప-దీప-నైవేద్యాలు సమర్పించి నీరాజన మంత్ర పుష్పములతో "పరమేశ్వరుని" విశేషముగా ఆరాధన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, పండితులు రాజేశ్వర్, గోవర్ధన్ శర్మ, శంకర మల్లిఖార్జున శర్మ, మహేష్ తదితరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణం

తిరుమల, నవంబర్ 18 (ఆంధ్రపత్రిక):శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి గత కొన్ని రోజులుగా తిరుమలలో ఏర్పడిన రద్దీ నేడు చాలా వరకు తగ్గింది. సోమవారం 62,085 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 21,335 మంది భక్తులు తలనీలాలను సమర్పించారు. స్వామి వారికి కానుకల రూపంలో హుండీలో 3.78. కోట్ల రూపాయల సమర్పించారు. ఇక టైం స్లాట్ దర్శనానికి కంపార్ట్మెంట్లో వేచి ఉండక గంటలోపు శ్రీవారి దర్శనం అవుతుంది. దర్శన్ టికెట్ లేని భక్తులకు సుమారు 8 గంటల సమయం దర్శనానికి పడుతుంది. 300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ కలిగిన భక్తులు రెండు గంటలు లోగా శ్రీవారి దర్శనం పొందారు.

మహిళల భద్రతకు చంద్రబాబు పెద్దపీట

వైసీపీ ప్రభుత్వంలో 30 వేల మంది మహిళలు, బాలికలు అదృశ్యమైనా ఎటువంటి చర్యలూ తీసుకోలేదు

18 మంది మహిళల మిస్సింగ్ కేసులను ఛేదించిన పోలీసులు

ఏపీ పోలీసులను చూసి నేను గర్వపడుతున్నా..

విజయవాడ పోలీసులకు హ్యాట్సాఫ్ చెప్పిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్..

అమరావతి,నవంబరు 19 (ఆంధ్రపత్రిక): మహిళల భద్రత, వారి హక్కులు పరిరక్షించేందుకు ఏపీ పోలీసులకు సీఎం చంద్రబాబు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పారు. అలాగే మహిళలపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపైనా కఠిన చర్యలు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖకు పూర్తి మద్దతు ఉంటుందని ఆయన చెప్పు కొచ్చారు. రాష్ట్రంలో గత వైసీపీ ప్రభుత్వంలో 30 వేల మంది మహిళలు, బాలికలు అదృశ్యమైనా ఎటువంటి చర్యలూ తీసుకోలేదని పవన్ కల్యాణ్ మరోసారి ధ్వజమెత్తారు. వారి అదృశ్యంపై ఒక్క ప్రకటనా జగన్ సర్కార్ చేయలేదని ఆయన మండిపడ్డారు.

కానీ ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్పు మొదలైందని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా 18 మంది మహిళలకు సంబంధించిన మిస్సింగ్ కేసులను ఛేదించిన విజయవాడ సిటీ పోలీసులకు డిప్యూటీ సీఎం పవన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పటిష్టమైన లా అండ్ ఆర్డర్ అమలు చేస్తామని ముందే చెప్పినట్లు ఆయన గుర్తు చేశారు. హెూంమంత్రి వంగలపూడి అనిత నేతృత్వంలో కేసులు ఛేదించిన టాస్క్ ఫోర్స్ పోలీసులకు, హెూంమంత్రిత్వ శాఖకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం అభినందనలు తెలియజేశారు. ఏపీ పోలీసులను చూసి తాను గర్వపడుతున్నట్లు ఉప ముఖ్య మంత్రి అన్నారు. పౌరులు సైతం చురుకుగా, అప్రమత్తంగా ఉంటూ మన గ్రామాలు, పట్టణాలు, నగరాలను సురక్షితంగా మార్చుకోవాలని, వాటిని మరింత భద్రంగా మార్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ కపిలేశ్వరాలయంలో శాస్త్రోక్తంగా లక్షబిల్వార్చన

తిరుపతి, నవంబర్ 19, (ఆంధ్రపత్రిక): తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం లక్ష బిల్వార్చన సేవ శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులోభాగంగా ఉదయం 3 గంటలకు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అభిషేకం, అలంకారం, అర్చన నిర్వహించారు. ఉదయం 6 నుంచి 12 గంటల వరకు లక్ష బిల్వార్చన సేవ జరిగింది. ఇందులో లక్ష బిల్వ పత్రాలతో స్వామివారిని అర్చించారు. సాయంత్రం చంద్రశేఖర స్వామివారి ఉత్సవమూర్తులు పురవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రధాని నరేంద్ర మోడీని మేధావులు మెచ్చుకుంటున్నారు

- బిజెపికి ప్రజలు దగ్గరవుతున్నారు...
- రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్ సుశీలరావును పార్టీలోకి ఆహ్వానించిన పురంధేశ్వరి

దేశవ్యాప్తంగా మేధావులంతా ప్రధాని నరేంద్ర మోడీని మెచ్చుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.దేశ వ్యాప్తంగా మేధావులంతా బిజెపికి దగ్గరవుతున్నారని ఆమె పేర్కొన్నారు. కృష్ణాజిల్లా మచిలీపట్నం కు చెందిన రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సాయన సుశీలరావును మంగళవారం పార్టీ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. విజయవాడలోని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పురంధేశ్వరి మాట్లాడుతూ దేశ ఔన్నత్యాన్ని పెంపొందించే విధంగా ప్రధాని నరేంద్ర మోడీ నిత్యం పని చేస్తున్నారన్నారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దేశం ఎన్నో సవాళ్ళను ఎదుర్కొందని వాటి పరిష్కారంలో ఆ పార్టీ విఫలమయిందన్నారు. అందుకు భిన్నంగా ఇప్పుడు మోడీ పాలనలో భారతదేశ ముఖచిత్రం కనిపిస్తుంద న్నారు. ప్రపంచ వ్యాప్తంగా భారతదేశ కీర్తి ప్రతిష్టలు పెంపొందడానికి మూలకారకులుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గుర్తింపు పొందారన్నారు. ఫలితంగానే మేధావులు ఆయన్ను మెచ్చు కుంటూ బిజెపికి దగ్గరవుతున్నారన్నారు.దానిలో భాగంగానే మచిలీ పట్నం చెందిన రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, పూర్వపు ఆర్ఎస్ఎస్ కార్యకర్త సాయన సుశీలరావు పార్టీలోకి రావడం జరిగిందన్నారు. ఆయన రాకతో కృష్ణా జిల్లాలో బిజెపి మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. సాయన సుశీలరావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో నలు దిక్కులా బలోపేతం అవుతుందన్నారు. మోడీ పాలనా దక్షతను ప్రపంచ దేశాలు కీర్తిస్తున్నాయన్నారు. రాజకీయ ఆర్థిక సామాజిక రంగాల్లో మన దేశం బలమైన స్థిరత్వాన్ని పొందుపరచుకోడానికి నరేంద్ర మోడీ కారణభూతుడ య్యారన్నారు. ఓ భారతీయుడిగా తాను ఆయన నాయకత్వంలో పనిచే యాలనే అభిలాషతో వున్నానన్నారు. అలాగే రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పార్లమెంటు సభ్యురాలు పురంధేశ్వరి ఎంతో చాకచక్యంగా రాష్ట్రంలో పనిచేస్తుందన్నారు. ఎన్డిఏ కూటమిలో పురంధేశ్వరి పాత్ర ఎంతో అభినందనీయమన్నారు. కూటమి పాలనలో అమరావతితో పాటు కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం అభివృద్ధిని కాంక్షించి తాను బిజెపిలో పనిచేయదలిచానన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కృష్ణా జిల్లా అధ్యక్షులు రాజబాబు, మచిలీపట్నం నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి సోడిశెట్టి బాలాజీ ,ప్రముఖ న్యాయవాది కూనపురెడ్డి శ్రీనివాస్, మచిలీపట్నం మండల పార్టీ అధ్యక్షులు సూరిశెట్టి హరికృష్ణ, పార్టీ నాయకులు డి.శ్రీరామచంద్ర మూర్తి, సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా దీపోత్సవం, సంకట హర చతుర్థి

అర్చక స్వాములతో ఎస్.ఎస్.ఆర్.ఆంజనేయులు

నిజాంపేట్ శివాలయంలో దీపోత్సవం

దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు

హైదరాబాదు, నవంబర్ 19 (ఆంధ్రపత్రిక): సంకట హర చతుర్థి సందర్భంగా వినాయకుని గరికతో పూజిస్తే సకల విఘ్నాలు తొలగిపోతాయని ఆధ్యాత్మిక సేవకులు ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు పేర్కొన్నారు. హైదరాబాదు నగరంలోని నిజాంపేట్ శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి వారి ఆలయంలో మంగళవారం సంకట హర చతుర్థి, సహస్ర దీపాలంకరణ సేవ దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు దీపాలు వెలిగించి పరవశించిపోయారు. శివుని జన్మ నక్షత్రం కావున శివలింగం, మంగళవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, సంకట హర చతుర్థి కావున విఘ్నేశ్వరుని బొమ్మలతో మహిళల బృందం ముగ్గులు వేసి భక్తులను ఆకట్టుకున్నారు. రాజేందర్ పరమేశ్వరునికి సమర్పించిన ఉయ్యాలలో స్వామివారికి పవళింపు సేవ నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధరమల్లె గౌతమ్ కుమార్ శర్మ, రాజేశ్వర్, శంకర మల్లిఖార్జున శర్మ, మహేష్ పామర్తి సౌజన్య, కలిదిండి పద్మ, కుసుమ, సరిత, పుష్పలత, సత్యరాణి, సుభాషిణి, జానకి, తులసీ గోవర్ధని తదితరులు పాల్గొన్నారు. కార్తీక మాసంలో దీపాలంకరణ సేవ దీపోత్సవం అందునా శివుని జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా మరియూ సంకట హర చతుర్థి మంగళవారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రీతికరమైన మంగళవారం రావటంతో భక్తులు పరవశించి పోయారు. రాజేందర్, శ్రీరామ్ కుమార్, సూర్యనారాయణ, సత్యనారాయణ, మురళీ మోహన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com